Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 166 పేజీలు - 08

శుక్రవారం, సెప్టెంబర్ 8, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## టికెట్ ఇస్తామన్నా రాని సీనియర్లు

### బీజేపీలో ఏంటీ పరిస్థితి.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఇంకా మూడు నెలలే గడువు ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఇప్పటికే 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో నాలుగు స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేసింది. ఇప్పటికే పార్టీ నేతల నుంచి దరఖాస్తులు స్వీకరించి స్క్రీనింగ్ ప్రక్రియ కూడా పూర్తి చేసింది. ఒక్కో నియోజకవర్గానికి 3 పేర్లతో హై కమాండ్‌కు పంపించింది. త్వరలోనే జాబితా ప్రకటించే అవకాశం ఉంది.

**కాంగ్రెస్ పద్ధతినే అనుసరించిన బీజేపీ**

ఇక తెలంగాణలో మరో పెద్ద పార్టీ బీజేపీ కూడా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభించింది. సెప్టెంబర్ 5 నుంచి 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈమేరకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల్లోనే భారీగా దరఖాస్తులు వచ్చాయి. అయితే దరఖాస్తు చేసుకున్నవారిలో చాలా మంది జూనియర్ నేతలే. సీనియర్లు టికెట్ దరఖాస్తుకు దూరంగా ఉన్నారు.

**దరఖాస్తు చేసుకోకపోతే**

దరఖాస్తు చేసుకోకపోతే టిక్కెట్ ఇవ్వరా అని హైకమాండ్ తోనే జోకులేస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేతలు. నిజంగా వారు తమ నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి లేదు.అయినా సరే వారు మాకు కాక ఇంకెవరికి టిక్కెట్ ఇస్తారన్నట్లుగా ఉన్నారు. అందుకే టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కౌంటర్లు తెరిచినా ఎవరూ దరఖాస్తు చేసుకోవడం లేదు. కింది స్థాయి నేతలు వచ్చి దరఖాస్తులు చేసుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికే టిక్కెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పడంతో రేవంత్‌రెడ్డి సహా అందరూ దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు కూడా దరఖాస్తు చేసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ దరఖాస్తుకు రూ.50 వేల ఫీజు పెట్టింది. బీజేపీలో అలాంటి ఫీజుల గోల లేదు. అయినా సరే సీనియర్ నేతలు దరఖాస్తు చేసుకోకపోవడంతో. సీనియర్ల తీరుపై తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాశ్‌జవదేకర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. అందరూ దరఖాస్తు చేసుకోవాలని అంటున్నారు.

**పరిమితంగానే అభ్యర్థులు**

బీజేపీలో పోటీ చేయడానికి బలమైన అభ్యర్థులు పరిమితంగానే ఉన్నారు. అగ్రనేతలు కీలక నియోజకవర్గాల్లో పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే వారు తమ నియోజకవర్గాలకు కూడా దరఖాస్తు చేసుకోవడం లేదు. ప్రకాశ్‌జవదేకర్ కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో పదో తేదీ లోపు అందరూ దరఖాస్తు చేసుకునే చాన్స్ ఉంది. అయితే కొంత

6లో




## సనాతన ధర్మం వివాదంతో విపక్ష కూటమిలో విభేదాలు.?

### - సెల్ఫ్ డిఫెన్స్‌లో పడిన కాంగ్రెస్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కూటమిగా ఏర్పడిన తరవాత అందరి మాటా ఒకటే ఉండాలి. అందరి బాటా ఒకటే అవ్వాలి. కానీ ఇండియా కూటమిలో మాత్రం ఈ ఐక్యత కనిపించడం లేదు. అందుకు కారణం...ఒక్కో పార్టీది ఒక్కో సిద్ధాంతం అవడం. ఆయా రాష్ట్రాల రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల సిద్ధాంతాలు ఆధారపడి ఉంటాయి. ఇది సహజమే. ఇలా సైద్ధాంతిక వైరుధ్యాలున్న పార్టీలు ఒక్క చోటకు వచ్చినప్పుడు మాత్రం కొన్ని విషయాల్లో "మేము ఒక్కటే" అని చెప్పక తప్పదు. ఇప్పుడు సనాతన ధర్మం చుట్టూ తిరుగుతున్న రాజకీయాల్లో ఆ యునిటీ లేదని క్లారిటీ వచ్చేసింది. ద్రవిడ రాజకీయాల సిద్ధాంతం మొదటి నుంచి హిందూ ధర్మానికి వ్యతిరేకంగానే ఉంది. అదే మరోసారి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో స్పష్టమైంది. ఎన్నికల సమయంలో ఈ మాత్రం సంచలనం కోరుకోవడం పొలిటికల్ వ్యూహమే. తమిళనాట ఈ రాజకీయాలు చెల్లుతాయి. కానీ అన్నిచోట్లా ఇది వర్కౌట్ అవ్వదు. అందుకే కాంగ్రెస్ ఈ విషయంలో

6లో

## కొంతమంది పోలీసుల వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు

- జగన్‌పై తిరుగుబాటు చేయాల్సిందేనన్న లోకేష్
- ఫిష్ ఆంధ్రాని, ఫినిష్ ఆంధ్రా చేశారన్న లోకేష్
- ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేసిన లోకేష్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టేలా చేస్తోందని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. గురువారం ఆయన నర్సాపురం మండలంలో పాదయాత్ర చేశారు. అనంతరం సరిపల్లిలో అగ్నికుల క్షత్రియులతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తమ కష్టాలను ఆయనకు వివరించారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని, రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశాలు ఇవ్వాలని అగ్నికుల క్షత్రియులు కోరారు. పార్లమెంటు నియోజకవర్గంలో తమ పిల్లలకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాల విజ్ఞప్తి చేశారు. తమ జీవన ప్రమాణాలు పెరుగుదలకు మినీ హార్బర్ కట్టాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వేటకు వెళ్లి ప్రమాదంలో చనిపోతే ఇన్సూరెన్స్ రావడం

6లో

## ఎన్నికల వేళ పిట్టలదొర వింతలు

- సీఎం కేసీఆర్ పై మరోసారి ధ్వజమెత్తిన షర్మిల
- పాలమూరు ఓట్ల కోసం దొర తొందరపడుతున్నాడని విమర్శలు
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ సర్వనాశనం చేశాడని ఆగ్రహం
- దక్షిణ తెలంగాణలో డిపాజిట్లు దక్కవన్న సర్వేలతో దొర భయపడుతున్నాడని ఎద్దేవా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పనులేమీ చేయకుండానే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

6లో



## భారత్-ఆసియాన్ సహకారానికి 12 అంశాలు ప్రతిపాదించిన ప్రధాని

- ఇండోనేషియా రాజధాని జకార్తాలో ఆసియాన్-భారత్ సదస్సు
- జకార్తాలో మోదీకి ఘనస్వాగతం
- ఆసియాన్ కూటమి అభివృద్ధికి కేంద్ర స్థానమన్న మోదీ
- ఆసియాన్ కూటమితో భారత్ ను అనుసంధానించాలని సూచన

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరిగిన ఆసియాన్-భారత్ 18వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆగ్నేయాసియా దేశాల మధ్య సహకారం ఉండాలని సూచించారు. ఆసియాన్-భారత్ సదస్సుకు భారత్ పూర్తి మద్దతుని అందించిందని.. భారతదేశం'యాక్ట్ ఈస్ట్' విధానానికి ఆసియాన్ సదస్సుకు మూల స్థంభం అని కూడా ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారతదేశానిదే కీలక పాత్రని స్పష్టం చేశారు. ఆసియాన్‌లో 'కొత్త ప్రచ్ఛన్న యుద్ధం' గురించి చైనా హెచ్చరించిన నేపథ్యంలో ప్రధాని మోడీ

6లో



## 'భారత్' కోసం అభ్యర్థన వస్తే..

- ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో ఆహ్వాన పత్రికలు
- విదేశీ అతిథులకు జీ20 బుక్‌లెట్‌లపై భారత్ పేరు
- అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటామన్న ఐరాస



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జీ20 శిఖరాగ్ర సదస్సును పురస్కరించుకుని విదేశీ నేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపిన ఆహ్వాన పత్రికలపై 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడంతో రాజకీయ వివాదం మొదలైన విషయం తెలిసిందే. 'ఇండియా' పేరును 'భారత్'గా మార్చేస్తారంటూ ఎడతెగని చర్చ జరుగుతోంది. తాజాగా, ఈ అంశంపై ఐక్యరాజ్య సమితి కూడా స్పందించింది. పేర్ల మార్పుపై సభ్య దేశాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది.'ఇండియా' పేరు ఇంగ్లిష్‌లోనూ 'భారత్'గా మారనుందా? అన్న మీడియా ప్రతినిధుల ప్రశ్నకు ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ డిప్యూటీ అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ స్పందించారు. గతేడాది టర్కీ తన పేరును

6లో

## వైఎస్ఆర్సీపీలో హై టెన్షన్

- విదేశీ పర్యటన నుంచి రాగానే బిగ్ ఛేంజ్
- పార్టీ నేతలందరిలో అదే ఉత్కంఠ

**ముఖ్యమంత్రి జగన్ విదేశాల్లో ఉన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మాత్రం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. జగన్ తిరిగి రాగానే ఏదో భారీ మార్పు ఉంటుందనే ప్రచారం పార్టీలో జరుగుతుంది.**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన ఈ నెల 10 లేదా 11వ తేదీన తిరిగి విజయవాడకు వచ్చే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి 9వ తేదీనే ఆయన తిరిగి రావాల్సి ఉన్నా, అనివార్య కారణాల వలన పర్యటన షెడ్యూల్ రెండు రోజుల పాటు పొడిగించారని చెబుతున్నారు. అయితే రాష్ట్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్

6లో

## తెలంగాణలో తగ్గిన వరిసాగు

### - ఎంత శాతం తగ్గిందంటే.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం సీజన్ లో వరిసాగు తగ్గుముఖం పట్టింది. సాధారణ వరి సాగు విస్తీర్ణానికి గాను 119 శాతం పెరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపినప్పటీ.. గత సంవత్సరంతో పోలిస్తే తగ్గినట్లు చెప్పారు. వానాకాలం సీజన్ లో రాష్ట్రంలో పంటల సాగు 120.50 లక్షల ఎకరాలకు చేరిందని బుధవారం వ్యవసాయ శాఖ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 124.28 లక్షల ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని లక్ష్యంగా పెట్టుకోగా అందులో 97 శాతానికి పంటల సాగు చేరుకుంది. 49,86,634 ఎకరాల సాధారణ

6లో



## ఇక ఢిల్లీలోనే కసరత్తు

### - సెప్టెంబర్ మూడో వారంలో తుది జాబితా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ టిక్కెట్ల కసరత్తు హైదరాబాద్ లో పూర్తయింది. షార్ట్ లిస్ట్ నేతల జాబితాను ఢిల్లకి పంపించారు. కేంద్ర ఎన్నికల కమిటీ తుది జాబితాను ఖరారు చేస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం వచ్చిన వెయ్యి దరఖాస్తులను మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ పరిశీలించింది. అభిప్రాయ సేకరణ జరిపింది. ఇందుకోసం రెండు రోజులు గాంధీభవన్‌లో ఓ రోజు హెూటల్‌లో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన సమావేశం అయింది. రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తయింది. తుది నివేదిక రూపొందించి సీల్డ్ కవర్లో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీకి, స్క్రీనింగ్ కమిటీ పంపించారు. దాదాపుగా 30 నియోజకవర్గాల్లో ఒకే అభ్యర్థిని రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీ సిఫారసు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. మిగిలిన నియోజకవర్గాల అభ్యర్థులపైనా చర్చించింది. త్వరలోనే అన్ని నియో జకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్



6లో

## ఒకేసారి ఏపీ - తెలంగాణ ఎన్నికలు

### - ఢిల్లీ సంకేతాలు, బిగ్ ప్లాన్.?



ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మిషన్ - 2024 లో భాగంగా బీజేపీ కేంద్రం నాయకత్వం వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకొనే ప్రయత్నం చేస్తోంది. అదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల పైన తాజాగా సంకేతాలు అందుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికలు ఒకేసారి జరిగేలా కొత్త చర్చ తెర మీదకు వచ్చింది.

**లోక్ సభతో పాటుగా అసెంబ్లీ ఎన్నికలు**

ఈ ఏడాది డిసెంబర్ లో తెలంగాణతో సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. కానీ, కేంద్రం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జమిలి ఎన్నికల పైన చర్చ వేళ

6లో

## శిల్పారామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)మాదాపూర్ లోని శిల్పారామం లో శ్రీకృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా జరిగాయి.

గురువులు దుర్గేష్ నందిని, కుమారి ప్రణవి తుమ్మాటి, కుమారి సాత్వికల శిష్య బృందం గోవర్ధన గిరిధారి, కృష్ణశబ్దం, ముద్దుగారే యశోద, మరకతమణిమయ , సతులారా చూడరేయ్, కృష్ణాష్టకం, చిన్ని శిశువు , బృందావన తిల్లాన మొదలైన అంశాలను చిన్ని చిన్ని కృష్ణులు తో గోపికలు ప్రదర్శించన నృత్య ప్రదర్శన చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడ శ్రీ కృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణ పరమాత్మ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, అరికెపూడి గాంధీ హాజరయ్యారు.ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ కోసం ఈ భుమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హాఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్, బాబు మోహన్ మల్లేష్, మల్లేష్ యాదవ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తా

**- భేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంక్షేమం,వారి అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బిసి సంఘాల ఐక్య వేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ అన్నారు. గురువారం బిసి సంఘాల నేతలు, విశ్వకర్మ సంఘం గౌరవ సలహదారు మాణిక్యం చారి,కోశాధికారి ఆంజనేయులు చారి లతో కలిసి వారి అభివృద్ధి కోసం భవిష్యత్తులో కలిసి పనిచేసినందుకు చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన దామాషా ప్రకారం రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, సామాజికంగా,విద్యాపరంగా, రాజకీయంగా,ఆర్థికంగా బీసీలు వెనుకబాటు గురవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాల నుంచి అందే ఫలాలు బీసీ వర్గాలకు అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చారి,సురేష్ చారి, అంబకృష్ణ చారి,నరేష్ చారి, గోపాల్ చారి,రాధాకృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.

## బాపునగర్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



అమీర్ పేట (ప్రశ్న న్యూస్) శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగాశ్రీ వీరాంజనేయ వేంకటేశ్వరుడుషిరిడీ సాయి బాబా దేవాలయంలో బాపు నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ తో కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు



మాట్లాడుతూ బాపు నగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని బస్తీ వాసులు భక్తి పరవశంలో మునిగిపోయారన్నారు.

# మాటమీద నిలబడ్డ దేవేందర్ రెడ్డి

### తడి బట్టలతో ఆరోపణల ఖండన..!!






**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** తనపై చేసిన అవినీతి ఆరోపణలు అవాస్తవమని. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇఫ్కో డైరెక్టర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ ఎం.దేవేందర్ రెడ్డి ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో తడి బట్టలతో ఖండించారు. గురువారం ఉదయం 8 గంటలకు కొంతమంది చేసిన ఆరోపణలను సవాల్గా తీసుకొని దేవేందర్ రెడ్డి ఏడుపాయల చేరుకున్నారు. అనంతరం ఏడుపాయల మంజీరా నది చెక్ డ్యామ్ వద్ద నీటిలో స్నానం చేసి రాజగోపురం వద్ద ప్రతిష్టించిన వన దుర్గ మాతకు పూజలు చేశారు. అనంతరం మాట్లాడారు. నేను నియోజకవర్గంలో కానీ, ఏడుపాయల్లో కానీ ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అమ్మవారి సమక్షంలో స్పష్టం చేశారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయలలో, బంగారం వెండి ఇతర అంశాల్లో తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. దేవేందర్ రెడ్డి అవినీతిని నిరూపిస్తామని ప్రకటించిన నేపథ్యంలో తన నిజాయితీ నిరూపించేందుకు అమ్మవారి ముందు తడి బట్టలతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.. తన హాయంలో కోనాపూర్ సొసైటీని రూ. 40 కోట్ల టర్నవర్ తో ప్రథమ స్థానంలో నిలిపానన్నారు. తనపై ఆరోపణలు చేస్తూ పదవిని తొలగించడంపై హైకోర్టును ఆశ్రయించానని, ఎవరికైనా కిందిస్థాయిలో న్యాయం జరగకుంటే హైకోర్టును ఆశ్రయిస్తారన్నారు. నావల్ల ఒక రూపాయి అవినీతి జరిగితే పది రూపాయలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నేను న్యాయ వాది వృత్తితో పాటు వ్యాపార పరంగా, నాలుగు రాష్ట్రాలకు ఇఫ్కో డైరెక్టర్ గా పనిచేస్తూ న్యాయబద్ధంగా సంపాదించాం తప్ప అక్రమంగా కాదన్నారు. ఏడుపాయల బంగారం, వెండి విషయంలో వన్ పర్సెంట్ కూడా తెలియదని తెలిపారు. సీఎం ఆఫీస్ వెళ్లి మళ్లీ ఈవో ఇక్కడే ఉండేటట్లు చెప్పలేదని తెలిపారు.ఈవో ద్వారా తనకు వాటా కానీ, రూపాయి కానీ వచ్చేది కాదని స్పష్టం చేశారు.ఏడూ పాయల పెద్ద టెంపుల్ అయిందని అసిస్టెంట్ కమిషనర్ క్యాడర్ ఉన్న ఈఓ కావాలని పాలక వర్గానికి చెప్పింది నేను అన్నారు. పాలకవర్గం తీర్మానం చేస్తే దాన్ని ఎండోమెంట్ కమిషనర్ దగ్గర తీసుకెళ్లాలని గుర్తు చేసినట్లు తెలిపారు.సెకండ్ గ్రేడ్ ఈవో కావాలనుకుంటే అసిస్టెంట్ కమిషనర్ కావాలని ఎందుకు కావాలని అడుగుతానని ప్రశ్నించారు.ఈవో ట్రాన్స్ఫర్ విషయంలో కూడా తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఏడుపాయల విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తనకు ఎలాంటి చివాట్లు పెట్టలేదని స్పష్టం చేశారు. గల్లీ దాటని లీడర్లకు సీఎం సీఎం ఆఫీస్ లో జరిగే విషయాలు తెలుస్తున్నాయి అంటే దాని వెనుకకుట్రదాగిఉన్నదన్నారు.కొంతమంది కావాలని కుట్ర చేస్తున్నారని, కుట్రలో భాగంగానే ఇవన్నీ జరుగుతున్నాయని ఆరోపించారు.దమ్ము, ధైర్యమున్న నాయకులు నామీద ఆరోపణ చేసిన వాళ్లందరూ కూడా తనతో లబ్ధి పొందిన వాళ్లే, సహాయం తీసుకుని నన్ను దేవన్న అన్నవాళ్లే అన్నారు. వాళ్ళ విజ్ఞప్తికి వదిలేస్తున్న అన్నారు.నా పైన ఆరోపణ చేసిన వారికి ప్రతి విషయంలో సహాయం చేశానన్నారు.వ్యక్తిగతంగా నియోజకవర్గంలో ఎవరికైనా, ఎప్పుడైనా సహాయం చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సామాజిక కార్యక్రమాలు చేశామన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో 15 వేల మంది యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరిగిందన్నారు.రామయంపేట, మెదక్ లో కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న వారికి ఆరు నెలలు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి భోజన వసతి కల్పించామన్నారు. నియోజకవర్గంలో ఏ స్పోర్ట్స్ కార్యక్రమం జరిగిన దానిలో భాగస్వామ్యం అయ్యా అన్నారు.నియోజకవర్గంలో దాదాపుగా 500 దేవాలయాలకు ఏదో విధంగా తాను ఆర్థిక సాయం అందజేశానన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తల కుటుంబాలకు ఎవరైనా మరణించిన లేదా నిరుపేదల వివాహాలకు ఆర్థిక సాయం అందజేశామన్నారు. కానీ ఎక్కడ కూడా మేం సాయం చేశామని చెప్పుకోలేదన్నారు. నియోజకవర్గంలో మేము సేవ చేశాము తప్ప ఎక్కడ కూడా అవినీతి చేయలేదన్నారు. ఎన్నికల కొరకు స్వార్థపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.ఎన్నికలున్నా, లేకున్నా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డామని పేర్కొన్నారు. సోషల్ సర్వీస్ చేయడానికి రైస్ మిల్ అసోసియేషన్ వారు బియ్యం ఇవ్వడం జరిగింది, అలాగే ఇద్దరు, ముగ్గురు కాంట్రాక్టర్లు వారికి బిల్లులు ఇప్పించినందుకు ఆర్థిక సహకారం అందించారని వాటిని కూడా సామాజిక కార్యక్రమలకు వినియోగించడం జరిగింది పేర్కొన్నారు. ఎ ఒక్క వర్క్ లో తను కమిషన్ తీసుకోలేదని స్పష్టం చేశారు. అమ్మవారి మీద ప్రమాణం చేసి చెపుతున్నా 60 ఏళ్ల వరకు సంపాదించిన ఆదాయం నా కుటుంబానికి, 60 ఏళ్ల తర్వాత సంపాదించింది సమాజానికి ఇవ్వాలన్న ఆలోచనతో ఉన్నానని తెలిపారు.కోవిడ్ వల్ల తనకున్న పనులు చేయలేకపోయానని సెప్టెంబర్ 10న తన పుట్టినరోజు 10 తర్వాత తన ఆదాయాన్ని 80190 శాతం సమాజానికి ఇవ్వాలని నిర్ణయించుకున్న అని దేవేందర్ రెడ్డి తెలిపారు..

**- తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

**- జాతరను తలపించిన ఏడుపాయల**

**- వందలాది వాహనాలతో భారీ ర్యాలీ**

ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో గురువారం ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అవినీతి ఆరోపణ విషయమై తడి బట్టలతో మాట్లాడతారన్న సమాచారం తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉదయాన్నే ఏడుపాయలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో ఏడుపాయల పరిసర ప్రాంతాలు జనాలు, వాహనాలతో జాతరను తలపించింది. దేవేందర్ రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని వివిధ మండలాలు నుంచి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఏడుపాయల నుండి మెదక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 500 కారులు, 200 ద్విచక్ర వాహనాలపై నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద పెద్ద ఎత్తున ర్యాలీగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ పర్సన్ లావణ్య రెడ్డి, రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు సోములు, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, రామాయంపేట, మెదక్ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, చంద్రపాల్, మెదక్, పాపన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వెంకట్ రెడ్డి, బిరాస మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, జితేందర్ గౌడ్, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తయిన సందర్భంగా నర్సాపూర్ లో భారీ ర్యాలీ

**- ర్యాలీ నిర్వహించిన టీపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**

**- టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా సంఘీభావ ర్యాలీ నిర్వహించిన టీపిసిసి ఉపాధ్యక్షులు మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ గాలి అనిల్ కుమార్ టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగిన జోడో యాత్ర విజయోత్సవ ర్యాలీ.ఈ సంధర్భంగా అంజనేయులు గౌడ్ మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై సమర శంఖం పూరిస్తూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపు 4081 కిలోమీటర్ల మేర తన పాదయాత్రతో భారతదేశ ప్రజలను కుల,మత, వర్గాలకతీతంగా ఒకతాటికి పైకి తెచ్చిన మహానేత, భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ అని అన్నారు. రానున్న రోజుల్లో జూడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలియజేశారు.

భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్ కౌడిపల్లి మండలం అధ్యక్షులు శ్రీనివాస రావు వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేష్ రెడ్డి నర్సాపూర్ పట్టణం వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్ నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ నర్సింగరావు లింగం నర్సాపూర్ మండల ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ జాతీయ మాల మహానాడు జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్ శివంపేట్ మండల్ యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ చారి సీతారాం పూర్ మన్నే వెంకటెష్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, కిసాన్ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరలు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ బి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కౌడిపల్లి మండల పరిధిలోని బి వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో టీచర్ మహేశ్వరి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో చిన్నారులకు వేష ద్వారాలతో ఆకట్టుకొని చిన్నారుల నృత్య ప్రదర్శనలను చూడడానికి గ్రామ ప్రజలు తరలివచ్చారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మహేశ్వరి మాట్లాడుతూ ఈ చిన్న బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ వెన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు, అలా విన్న ముద్దల దొంగతనంలో మానవులకు అందని దేవ రహస్యం ఉందంట, వెన్న జ్ఞానికి సంకేతంగా చెబుతారు అని అంగన్వాడి టీచర్ మహేశ్వరి పేర్కొన్నారు, శ్రీకృష్ణుని తత్వం చాలా గొప్పది, బాల్యంలోనే తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు వెన్న ముద్దలు ఎక్కువగా ఇష్టంగా తినేవాడు, వెన్న జ్ఞానానికి సంకేతం, వెన్న నల్లని కుండలలో కదా ఉండేది , "అజ్ఞానికి సంకేతం నల్లని కుండ" వెలుగుకు , విజ్ఞానానికి చిహ్నం తెల్లని వెన్న, తన భక్తుల మనసులోని అజ్ఞానమమే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడం కోసమే కన్నయ్య వెన్న తినేవాడు అని అంగనవాడి టీచర్ మహేశ్వరి తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ యాద గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రవీందర్ గౌడ్ , సుభాష్ గౌడ్, పుట్టి శంకరయ్య, తలారి కిషన్, నెల్లి బట్టయ్య, లక్ష్మణ్, పాండు, సత్యనారి , యాదగిరి గౌడ్ , అంగన్వాడి ఆయమ్మ ఖశీబి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన

**నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చిలుముల విట్టల్ రెడ్డి 107 వ జయంతి సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,సుహాసిని రెడ్డి కౌడిపల్లి లో విట్టల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిలుముల మధన్ రెడ్డి మాట్లాడుతూ చిలముల విట్టల్ రెడ్డి ప్రజల కోసం చివరి వరకు పనిచేసారు నిందలకు తావు లేకుండా ప్రజలకు అండదండగ ఉంటు, రాజకీయ పరంగా వ్యక్తిగత పరంగా వితల్ రెడీ ప్రజల శ్రేయస్సు కోరుకున్న మహొన్నత వ్యక్తి వితల్ రెడ్డి అంటే ప్రజల మనిషిగా పెరున్నటువంటి వ్యక్తి అని చెప్పుకొచ్చరు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్,జడ్పిటిసి కవిత అమర్ సింగ్, ఎంపిటిసి మంజుల శివాంజనేయులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రాముఖ్య వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తా పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ చిన్నం రెడ్డి, కౌడిపల్లి మండల బి ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, నాయకులు దుర్గ గౌడ్, మన్సూర్ హైమద్, నవీన్ రావు, నాయి కోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# కొత్త పార్లమెంట్‌లో కీలక బిల్లులు....

సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చింది కేంద్ర ప్రభుత్వం. పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు ఒకే దేశం, ఒకే ఎన్నిక పైనా చర్చ జరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికే దీనిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటైంది. అయితే...ఈ ప్రత్యేక సమావేశాలు పాత పార్లమెంట్ బిల్డింగ్‌లో జరుగుతాయా..? లేదంటో కొత్త భవనంలో నిర్వహిస్తారా అన్న అనుమానాలు తలెత్తాయి. ఈ విషయంలో కేంద్రం క్లారిటీ ఇచ్చింది. సెప్టెంబర్ 18న అంటే...తొలి రోజు సమావేశాలు పాత బిల్డింగ్‌లోనే జరుగుతాయని స్పష్టం చేసింది. ఆ తరవాత సెప్టెంబర్ 19న వినాయక చవితి సందర్భంగా కొత్త బిల్డింగ్‌లోకి షిఫ్ట్ అవుతున్నట్టు వెల్లడించింది. అంటే...సెప్టెంబర్ 19-23 వరకూ కొత్త పార్లమెంట్ భవనంలోనే ప్రత్యేక సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్‌ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అయితే...ఇప్పటి వరకూ ఈ సమావేశాల అజెండా ఏంటన్నది స్పష్టంగా చెప్పలేదు కేంద్ర ప్రభుత్వం. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిని ప్రశ్నించగా...త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. జూన్1వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌ని ప్రారంభించారు. మోదీతో పాటు లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇందులోనే సెన్గోల్ని ఏర్పాటు చేశారు. ప్రశ్నోత్తరాల సమయం, ప్రైవేట్ కార్యకలాపాలు ఉండవని లోక్‌సభ, రాజ్యసభ సెక్రటేరియట్‌ల నుంచి ఇటీవలే అధికారిక నోటిఫికేషన్ వెలువడింది. సెషన్‌లో ఐదు సిట్టింగ్‌లు ఉంటాయి. సభ్యులు విడిగా తాత్కాలిక క్యాలెండర్‌ని అందుకుంటారు. సెప్టెంబర్ 18 నుంచి 17వ లోక్‌సభ పదమూడో సమావేశాలు ప్రారంభమవుతాయని సూచిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ బులెటిన్ విడుదల చేసింది. సెప్టెంబర్ 18న సమావేశాలు ప్రారంభమవుతాయని, ఈ మేరకు సభ్యులకు సమాచారం ఇస్తున్నట్లు బులిటెన్‌లో పేర్కొంది. జమిలీ ఎన్నికలపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ సమావేశాలపై ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ్యసభ రెండు వందల అరవై ఒకటో సెషన్ సెప్టెంబర్ 18వ తేదీన ప్రారంభమవుతుందని, ఈ మేరకు సభ్యులకు తెలియజేస్తున్నట్లు రాజ్యసభ సెక్రటేరియట్ తెలిపింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సెప్టెంబర్ 18 నుంచి ఐదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అయితే సమావేశాల అజెండాను రహస్యంగా ఉంచారు. దీంతో పలు ఊహాగానాలు వస్తున్నాయి.మరో వైపు దేశం పేరును ఇండియా నుంచి భారత్ గా మార్చుతారనే ప్రచారం వేళ ఇండియా కూటమి నేతలు అత్యవసరంగా సమావేశమైంది.. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి మొదలయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా ఏంటి అని అడగటంతో పాటు వివిధ సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ లేఖ రాయనున్నట్లు తెలుస్తోంది. 24 పార్టీల ప్రతిపక్ష కూటమి ఇండియా తరఫున మరికొన్ని రోజుల్లో లేఖ రాస్తారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. దేశం పేరు మార్చనున్నారన్న వేళ ఇండియా కూటమి అత్యవసరంగా సమావేశమైంది. కాంగ్రెస్ పార్లమెంటరీ లీడర్లు సోనియా గాంధీ నివాసంలో సమావేశం అయ్యారు. అనంతరం ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమికి చెందిన నేతలు భేటీ అయ్యారు. ఇండియా అనే పేరును రాజ్యాంగం నుంచి తొలగించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కూటమి నేతలు మూకుమ్మడిగా చెప్పినట్లు సమాచారం. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను బహిష్కరించాలని కొన్ని చిన్న పార్టీలు సూచించగా అయితే పెద్ద పార్టీలు మాత్రే ఆ సూచనలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. సానుకూల అజెండాతో ప్రత్యేక సమావేశాలకు రావాలని నిర్ణయించుకున్నట్లు ఓ పార్టీ నాయకుడు తెలిపారు.

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఎందుకు పెడుతున్నారో కేంద్రం నుంచి ఎలాంటి స్పష్టత లేదని, ఈ ప్రత్యేక సెషన్ ప్రత్యేకత ఏమిటో దేశానికి తెలియదని, బీజేపీ అజెండా ఏమిటో దేశానికి చెప్పాలని కూటమి నాయకుడు ఒకరు డిమాండ్ చేశారు. అయితే ఈ ప్రత్యేక సమావేశాల్లో కూటమి పక్షాలు ఏకాభిప్రాయంతో చర్చించేలా మల్లిఖార్జున్ ఖర్గే కొన్ని అంశాలను ప్రకటించారు. అదానీ గ్రూప్ పై తాజా ఆరోపణలు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, మణిపూర్ లో హింసాత్మక పరిస్థితి, కాగ్ రిపోర్టు, అధిక కనీస మద్దతు ధర డిమాండ్, ఫెడరల్ ఏజెన్సీల దుర్వినియోగంపై చర్చించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలనని 28 పార్టీల నాయకులు నిర్ణయించినట్లు సమాచారం.

వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం 'ఇండియా' కూటమిగా ఏర్పడ్డ విపక్షాలకు మోకాలడ్డిన చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ.. 'ఇండియా' కూటమి పేరు సమస్యగా ఉన్నందున 'భారత్'గా మార్చుకుంటే, మరి 'భారత్' స్థానంలో భారతీయ జనతా పార్టీ మరేదైనా పేరు పెట్టుకుంటుందా? అని ప్రశ్నించారు.దేశం 140 కోట్ల మంది ప్రజలది, కేవలం ఒక పార్టీది కాదు అంటూ మండిపడ్డారు. అలాగే ఇంకా ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. ఒక వేళ విపక్ష కూటమి పేరును ఇండియా నుంచి భారత్ అని మార్చితే అప్పుడు ఏం చేస్తారంటూ ప్రశ్నించారు. తాము కూటమి పేరును భారత్‌గా మారిస్తే మీరు దేశం పేరును బీజేపీగా మారుస్తారా అంటూ అడిగారు.

# గుండెను కాపాడుకుందాం!

గుండె మన





గుప్పెడంతే ఉంటుంది. దాన్ని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా... స్పందించడం మానేస్తుంది. విచిత్రం ఏంటంటే... పురుషులతో పోలిస్తే మహిళలు గుండెను పెద్దగా పట్టించుకోరనేది వాస్తవం. అదే మనకు చేటు చేస్తోంది. ఉన్నట్టుండి సమస్యల్లోకి నెట్టేస్తోంది. అందుకే ఇకనుంచైనా హృదయాన్ని కాపాడుకుందాం. మనకూ మనసుంటుందని చాటి చెబుదాం.

ఒక కుటుంబ సంక్షేమం, భవిష్యత్తు... ఆ ఇంటి ఇల్లాలిపై ఆధారపడి ఉంటాయి. అందుకే ఆమె ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి. కానీ జ్వరమో, తలనొప్పో... మరేదైనా అనారోగ్యమో వస్తే చటుక్కున ఓ మాత్ర వేసుకుని పనిలో పడిపోతుంది. ఇక, గుండె ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యం అంతంతమాత్రమే. ఆ నిర్లక్ష్యమే...నివురుగప్పిన నిప్పులా ఆమెకు చిన్నవయసులోనే ముప్పు తెచ్చిపెడుతోంది. 'నేను బాగానే ఉన్నాను కదా...' అని సర్దిచెప్పుకోవడం, ఎప్పుడైనా డాక్టర్ దగ్గరకు వెళ్లినా... గుండె పరీక్ష చేయించుకునే అవకాశం వచ్చినా... తరువాత చూద్దాం అని వాయిదావేసే అలవాటు ప్రాణాలమీదకే తెస్తోంది. ఈ పరిస్థితి ఒక్క భారత్‌లోనే కాదు... ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరి సమస్య. సాధారణంగా స్త్రీలలో ఉండే ఈస్ట్రోజెన్ హార్మోను గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కానీ మెనోపాజ్ తరువాత ఆ హార్మోను విడుదల ఆగిపోతుంది. దాంతో పురుషులతో సమానంగా మహిళల్లోనూ గుండెకు సంబంధించి సమస్యలు మొదలవుతాయి. అయితే ఒకప్పటితో పోలిస్తే... ఇప్పుడు జీవనశైలిలో వచ్చిన మార్పుల వల్ల మెనోపాజ్ కన్నా ముందే హృదయ సంబంధిత సమస్యలు మహిళల్లో కనిపిస్తున్నాయి.

**సహజ కారణాలే కాదు...** సాధారణంగా స్త్రీ, పురుషులు ఎవరికైనా సరే... అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, స్థూలకాయం.. వంటివి గుండెకు హానిచేస్తాయి. ఇవి కాకుండా.. మెనోపాజ్‌తో పాటు ప్రత్యేకించి మరికొన్ని రిస్క్‌ఫ్యాక్టర్లు స్త్రీలలో గుండె సమస్యలు రావడానికి కారణం అవుతున్నాయి.

**మధుమేహం:** పురుషులతో పోలిస్తే.. మహిళల్లో మధుమేహం ఉన్నప్పుడు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు దీనివల్ల వల్ల మెనోపాజ్ కంటే ముందే ఈస్ట్రోజెన్ హార్మోను రక్షణ పోతుంది. దాంతో ఈ పరిస్థితి తలెత్తుతుంది.

**ఒత్తిడి:** ఈ సమస్య మహిళల్లో ఎక్కువ. కుంగుబాటు, ఒత్తిడి నుంచి బయటపడటానికి తగిన చికిత్స తీసుకోరు. దాంతో ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని కొనసాగించలేరు. ఆ ప్రభావం గుండెపై పడుతుంది.

**చురుగ్గా లేకపోవడం:** ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం, శరీరానికి తగిన శ్రమ లేకపోవడం కూడా గుండె వ్యాధులకు ఓ కారణమే.

**గర్భధారణ:** ఈ సమయంలో అధికరక్తపోటు ఉన్నా, మధుమేహం వచ్చినా, అంతకన్నా ముందే పీసీఓడీ సమస్య ఉన్నా... ఆ ప్రభావం భవిష్యత్తులో గుండె సమస్యలకు దారితీస్తుంది.

**వంశపారంపర్యం:** కుటుంబంలో గుండె జబ్బులు ఉన్నా... మహిళకు అది సమస్యగా మారొచ్చు. వీటన్నింటివల్లా ఎక్కువగా అయితే గుండెపోటు ఎదురవుతుంది. రక్తనాళాల్లో కొవ్వు చేరి ఆ నాళం సన్నగా మారి, మూసుకుపోతుంది. కొన్నిసార్లు ఆ నాళాల్లో నెత్తురు గడ్డకట్టుకుని దమనులు మూసుకుపోతాయి. దాంతో హార్ట్ ఎటాక్ వస్తుంది. అయితే మన దేశంలో మహిళల్లో వచ్చే గుండెజబ్బుల్ని కనుక్కోవడం చాలా కష్టం.

**సంకేతాలు ఉంటాయా...**

గుండెపోటుకి సంకేతాలు కనిపిస్తాయి కానీ... చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కొన్నిసార్లు అవేవీ కనిపించకపోయినా కూడా గుండెపోటు రావొచ్చు. అయితే కొన్ని లక్షణాలను బట్టి ఈ సమస్యను అంచనా వేయొచ్చు. అవేంటంటే ముఖ్యంగా మెడ, దవడ, ఎడమ భుజం, వీపు పై భాగం నొప్పిగా ఉండటం, పొట్టలో అసౌకర్యం, వికారం, వాంతి వచ్చినట్లుగా ఉండటం, ఆయాసం సహజం. అకారణంగా చెమట పట్టొచ్చు. అకారణంగా అలసట, కళ్లు తిరగడం వంటివీ ఎదురవుతాయి. ఛాతీభాగం పట్టేసినట్లుగా అనిపిస్తుంది. ఈ లక్షణాల ఆధారంగా సమస్యను అంచనా వేస్తారు.

**చికిత్స ఎలా అంటే.....**

గుండె పోటు వస్తే రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టొచ్చు. దానివల్ల హృదయానికి రక్త సరఫరా ఆగిపోతుంది. అదే జరిగితే యాంజియోప్లాస్టీ చేసి మళ్లీ రక్తసరఫరా జరిగేలా చేస్తారు. గుండె కండరం చనిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. యాంజియోప్లాస్టీ వీలుకాని పక్షంలో మందులు ఉంటాయి. అవి ఇచ్చిన మూడు నుంచి ఇరవైనాలుగ్గంటల్లోపు యాంజియోప్లాస్టీ చేస్తారు.



**నివారణా మార్గాలు...**

గుండెపోటు వచ్చాక ఆసుపత్రికి పరుగెత్తడం కన్నా ముందు నుంచీ నివారణా చర్యలపై దృష్టి పెట్టాలి. కొన్ని రిస్క్‌ఫ్యాక్టర్లను గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలి.

ఆహారంలో మార్పులు అవసరం. ప్రాసెస్ చేసినవి, శీతలపానీయాలు వంటివాటికి దూరంగా ఉండాలి. సహజంగా లభించే పదార్థాలు ఎంచుకోవాలి. అంటే దంపుడుబియ్యం, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, చేపలు, మొలకలు, నట్స్, కొవ్వులేని పదార్థాలు వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. చక్కెర, ఉప్పు శాతం తక్కువగా ఉన్న పదార్థాలు తీసుకోవాలి.

కనీసం గంటసేపు వ్యాయామం చేయాలి. మహిళలకు నడక మంచిది కాబట్టి.. రోజూ అరగంట నుంచి ముప్పావుగంట చొప్పున వారంలో ఐదురోజులు వేగంగా నడిచేలా చూసుకోవాలి. స్థూలకాయం సమస్యను అదుపులో ఉంచాలి. రోజంతా వ్యాయామం చేసే అవకాశం లేకపోతే... రోజులో సమయాన్ని విభజించుకుని వ్యాయామం చేయొచ్చు. జీవనవిధానం చురుగ్గా ఉండేలా చూసుకోవాలి. ఇంటిపనులు చేసుకోవడం, మెట్లెక్కి దిగడం, ఎక్కువసేపు కూర్చోకపోవడం వంటివి చేయాలి. ఇవన్నీ మీ గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.


గర్భధారణ సమయంలో అధికరక్తపోటు, మధుమేహం, అంతకన్నా ముందే వచ్చిన పీసీఓడీ ఉన్నవారు... వైద్యులు చెప్పిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ఆ తరువాత కూడా ఆ సమస్యల్ని అదుపులో ఉంచుకోవాలి. కుటుంబంలో ఎవరికైనా గుండెజబ్బులు ఉంటే... ముప్ఫైఏళ్లు దాటాక ప్రతి రెండుమూడేళ్లకోసారి కొలెస్ట్రాల్‌తో పాటు బీపీ, మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి. నెలసరి ఆగిపోయాక కూడా కొలెస్ట్రాల్ పరీక్ష తప్పనిసరి. ఒకవేళ ఆ సమస్య ఉంటే గనుక వైద్యులు మందులు సూచిస్తారు. పదేళ్లలోపు నుంచే కొలెస్ట్రాల్ నిల్వలు మొదలవుతాయి.

# మామూలు రోబో కాదు..
# పండ్లు కోసుకొచ్చి, బుట్టలో పడేస్తుంది

చిటారు కొమ్మన ఉన్న పండును కోసుకు రావాలంటే, ఇకపై చెట్టెక్కాల్సిన పనిలేదు. ఈ ఫొటోలో కనిపిస్తున్న పరికరం దగ్గర ఉంటే, ఎంత ఎత్తయిన చెట్టు నుంచైనా ఇట్టే పండ్లు కోసుకొచ్చి, బుట్టలో పడేస్తుంది. పెద్ద పెద్ద తోటల్లో వినియోగించుకోవడానికి అనువుగా రూపొందించిన ఈ పరికరం పేరు 'టెవెల్ ఎఫ్ఏఆర్ డ్రోన్'. ఇది డ్రోన్ మాత్రమే కాదు, రోబో కూడా. ఫ్లయింగ్ ఆటానమస్ రోబో (ఎఫ్ఏఆర్).అమెరికాకు చెందిన 'టెవెల్ టెక్' స్టార్టప్ కంపెనీకి చెందిన డిజైనర్లు దీనికి రూపకల్పన చేశారు. త్వరలోనే దీని పనితీరును అమెరికా, స్పెయిన్ దేశాల్లో ఎంపిక చేసుకున్న కొన్ని తోటల్లో పరిశీలించనున్నారు. పండ్లు కోసే ఈ రోబో డ్రోన్‌లను పెద్దసంఖ్యలో తయారు చేసేందుకు 'టెవెల్ టెక్' పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతోంది.మామూలు రోబో కాదు.. పండ్లు కోసుకొచ్చి, బుట్టలో పడేస్తుందిచిటారు కొమ్మన ఉన్న పండును కోసుకు రావాలంటే, ఇకపై చెట్టెక్కాల్సిన పనిలేదు. ఈ ఫొటోలో కనిపిస్తున్న పరికరం దగ్గర ఉంటే, ఎంత ఎత్తయిన చెట్టు నుంచైనా ఇట్టే పండ్లు కోసుకొచ్చి, బుట్టలో పడేస్తుంది. పెద్ద పెద్ద తోటల్లో వినియోగించుకోవడానికి అనువుగా రూపొందించిన ఈ పరికరం పేరు 'టెవెల్ ఎఫ్ఏఆర్ డ్రోన్'. ఇది డ్రోన్ మాత్రమే కాదు, రోబో కూడా. ఫ్లయింగ్



ఆటానమస్ రోబో (ఎఫ్ఏఆర్).అమెరికాకు చెందిన 'టెవెల్ టెక్' స్టార్టప్ కంపెనీకి చెందిన డిజైనర్లు దీనికి రూపకల్పన చేశారు. త్వరలోనే దీని పనితీరును అమెరికా, స్పెయిన్ దేశాల్లో ఎంపిక చేసుకున్న కొన్ని తోటల్లో పరిశీలించనున్నారు. పండ్లు కోసే ఈ రోబో డ్రోన్‌లను పెద్దసంఖ్యలో తయారు చేసేందుకు 'టెవెల్ టెక్' పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతోంది.





# చంద్రబాబు ను ఏపీ ప్రజలు తరిమికొడతారు

- చంద్రబాబుకు ప్రజలే రాజకీయ సమాధి కడతారు
- ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు
- నీరు చెట్టు పథకం పేరుతో టిడిపి నేతలు దోచుకున్నారు
- ఒక్క చెరువులో అయినా వాళ్లు చేసిన పని ఉంటే రాజకీయాలు వదిలేస్తా
- 56 కోట్ల 9 లక్షల నిధులతో గ్రామ సచివాలయ రైతు భరోసా హెల్త్ క్లినిక్స్ భవనాలు ఏర్పాటు చేశాం





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) చంద్రబాబు నాయుడు పై గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ఓ రేంజ్ లో రెచ్చిపోయారు. వైఎస్ పులి కాబట్టే ఆయన కడుపున పులి పుట్టిందని. చంద్రబాబు నాయుడు నక్క కాబట్టి ఆయన కడుపున గుంటనక్క లోకేష్ పుట్టాడంటూ ఫైర్ అయ్యారు ధైర్యం, సాహసం, సంకల్పం అంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి అని. ఎంత మంది తో కలిసి చంద్రబాబు కుట్రలు చేసినా జగన్ మోహన్ రెడ్డి బెదరలేదని గుర్తు చేశారు. 2014 నుండి 19 వరకు నీరు చెట్టు పథకం పేరుతో టీడీపీ నేతలు దోచుకున్నారని తిరుపతి జిల్లా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అన్నారు. గూడూరు మండలం మిట్టాత్మకూరు గ్రామంలో 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన జడ్పీ ఛైర్మన్ ఆనం అరుణమ్మ తో కలిసి ప్రారంభించారు.. అదే గ్రామంలో 19 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ...గూడూరు నియోజకవర్గంలో 56 కోట్ల 9 లక్షల నిధులతో 79 గ్రామ సచివాలయాలు, 79 రైతు భరోసా కేంద్రాలు, 59 హెల్త్ క్లినిక్స్ భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు.. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 2014 నుండి 19 వరకు నీరు చెట్టు పథకం పేరుతో టీడీపీ నేతలు దోచుకున్నారని ఆరోపించారు.. ఒక్క చెరువులో అయినా నీరు చెట్టు పథకం క్రింద వాళ్ళు చేసిన పని వుంటే తాను రాజకీయాలు వదిలేస్తానని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, సర్పంచ్ ఎల్ల.మమతమ్మ , ఎంపీటీసీ గాలి.మంజుల, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు , అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఒక వరం

## మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాకిటి సునితాలక్ష్మారెడ్డి..!!



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి పేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునితాలక్ష్మారెడ్డి ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ టౌన్ ఎన్.జీ.ఓ.ఎస్ కాలనీ కి చెందిన చౌటి సాయి కిరణ్ కి మంజూరైన? 1,00,000/- ఒక లక్ష రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును 8 వ వార్డ్ కౌన్సిలర్ పంబాల రాంచందర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ వాకిటి సునితాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నదని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ బ్రాహ్మణ రాజకీయ ఫోరమ్ సమావేశం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ బ్రాహ్మణ ఓటర్లు వచ్చే ఎన్నికల్లో ఎవరికీ ఓటు వెయ్యాలన్నది తెలంగాణ బ్రాహ్మణ రాజకీయ ఫోరమ్ నిర్ణయిస్తుందని గ్లోబల్ బ్రాహ్మిణ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది. ఎల్బీనగర్ లో విలేఖరుల సమావేశం లో వక్కలంక శ్రీనివాస్ రావు, కన్వీనర్ మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య, మహేశ్వరం బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక , బోడుప్పల్ బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక , తెలంగాణ కరణం నియోగి సంఘం, వనస్థలిపురం బ్రాహ్మణ సంఘాలు, కూకట్ పల్లి బ్రాహ్మణ సంఘాలు, వైదిక సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో కలసి నిర్ణయం చేస్తామని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కనీసం రెండు లక్ష ఓట్లను బ్రాహ్మణ రాజకీయ సమాఖ్య సూచించిన నాయకులకు వేసేలా కార్యాచరణం ఉంటుంది అని , ప్రతి నియోజకవర్గాలలో బ్రహ్మలను ఓటేస్ లాగా సంఘాలు ముందుకు వచ్చేలా చూస్తామని బ్రాహ్మిన్స్ యూనిటీ ఫరెవర్ ఫౌండర్ ఆలూరి అన్నారు. ఈనెల 10 న కాచిగూడ లోని యాదాద్రి భవన్ లో బ్రాహ్మణ రాజకీయ శంఖారావం సభను మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు , బ్రాహ్మణ కుటుంబాలు ఈ సభలో పాల్గొనాల్సిందిగా సూచించారు. వివరాలకు 9701609689, 9246341009, 9618300709 ఈ నంబర్ లకు ఫోన్ చేయొచ్చు అని వక్కలంక శ్రీనివాస రావు తెలిపారు.

# లాస్య పుట్టిన రోజుకు జనం నీరాజనం.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత పుట్టినరోజు సందర్భంగా కంటోన్మెంట్ సాయన్న అనుచరులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున నీరాజనం పడుతూ శుభాకాంక్షలు తెలిపారు . ఆమె నివాసంలో ఉదయం నుంచి పార్టీ అభిమానులతో కొలహాలంగా మారింది. అదేవిధంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా లాస్య నందిత పేరు ప్రకటించడంతో కంటోన్మెంట్ లో బడా నాయకులంతా వచ్చి ఆశీర్వదిస్తూ గెలుపు ఖాయం అంటూదీవించారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు జయహో లాస్య నందిత అంటూ గెలుపు ఖాయమంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పుట్టిన రోజులు వేడుకలు ఘనంగానిర్వహించారు. అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత తన పుట్టినరోజు సందర్భంగా సినిమా ఆటోగ్రాఫి,పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని పేర్కొన్నారు. మల్కాజ్గిరి ఎంపీ నియోజకవర్గం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న క్యాంప్ కార్యాలయానికి చేరుకుని లాస్య నందిత పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ జనం మధ్యలో కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ నియోజకవర్గం కంటోన్మెంట్ నియోజకవర్గం ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి,పాటు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డుమాజీ సభ్యులు నలినీ కిరణ్, పాండు యాదవ్,శ్యామ్ కుమార్ అనిత ప్రభాకర్, బోయిన పల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక ఆనందబాబు,మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సభ్యులు, రామకృష్ణ,మీనా భాస్కర్,భాస్కర్ ముదిరాజ్,నారాయణ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సదానంద గౌడ్,పనస సంతోష్ సంతోష్ కుమార్,పింజర్ల మురళి,మల్లేష్, వేణు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీలో అంతర్గత కుమ్ములాట

**టిడిపిలోకి వైసిపి నేతలు జంపు జిలానీలు.?**

**- తెర వెనుక వైసీపీ నేతలు టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం**



ఓజిలి( ప్రశ్న న్యూస్) అధికార వైసీపీలో అంతర్గత కుమ్ములాటలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఓజిలి మండలం లో ఒక్కొక్క పంచాయతీకి మూడు వర్గాలు ఉండడం తలనొప్పిగా మారింది. ఎవరికి వారు తమ పట్టు నిరూపించుకునేందుకు పావులు కదుపుతుండడంతో కేడర్ తీవ్ర గందరగోళానికి గురవుతోంది. పై వారి దృష్టికి విషయం చేరినా. సమస్య కొలిక్కి రావడం లేదు. ఓజిలి మండలం లో మూడు ముక్కలాట మొదలైంది. ఎవరికి వారు తమదే పైచేయి అంటూ పెత్తనం చెలాయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ పెద్దలకు విషయం తెలిసినా. పరిస్థితి సద్దుమణగడం లేదు. ఎరికి చెబితే ఎవరు అలుగుతారో తెలయని పరిస్థితి ఉంది. దీంతో ప్రస్తుతానికి అధిష్టానం చూసి చూడనట్టు వదిలిస్తోంది. ఇదే అదునుగా ఆ వైసిపి కీలక నేతలు ఎవరి కార్యచరణను వారు అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్న దృశ్య వైసిపి లోని కొందరు బడా ,చోటనేతలు తెదేపాలోకి జంపు జిలానీలు అవుతున్నట్లు సమాచారం. ఐదేండ్లు అధికారంలో ఉన్న ఒక్క కాంట్రాక్ట్ పని లేకపోవడం పంచాయతీ సర్పంచ్ ,ఎంపిటిసి, ఎన్నికల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి అభ్యర్థులను గెలిపించుకున్న కనీసం పంచాయతీలకు మంజూరైన 14,15,వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం లాగేసుకుని తన ఖాతాలకు జమ చేసుకుంది . పంచాయతీల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోవడం అభివృద్ధి పనే లేకపోవడం ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో కార్యకర్తల అభీష్టం మేరకు ముందుగానే తెలుగుదేశం పార్టీలో చేరితే సముషిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర, జిల్లా, నేతలు ఇవ్వడంతో వైసీపీకి గుడ్ బై చెప్పి తెదేపాలకు చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. కొంతమంది బడా చోటా నాయకులు తెదేపాలోకిచేరేందుకు క్యూ కడుతున్నారు. సులూరుపేట నియోజకవర్గంలో తెదేపా గట్టి అభ్యర్థిని నిలబెట్టేందుకు అన్వేషిస్తుంది. ఈ తరుణంలో కొత్త వ్యక్తికి ఆసం ఇస్తారన్నట్లు సమాచారం. మండలంలో వైసీపీలో ప్రధమశ్రేణి నాయకులకే మట్టి,ఇసుక ,గ్రావెల్, తోలుకునేందుకు ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ కష్టపడ్డ కార్యకర్తలను వదిలేసారని ఆసంతృప్తితోనే పార్టీ మారుతున్నట్లు త్వరలో కార్యకర్తల సమావేశపరిచి పార్టీలో చేరాలనే నిర్ణయించుకుని పార్టీలోకి వెళుతున్నట్లు నాయకులు బహిరంగంగానే అంటున్నారు.

# కృష్ణం వందే జగద్గురుం

## కనుల పండగల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



రాయికల్ (ప్రశ్న న్యూస్) రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండగ ల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం సభ్యులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు పిల్ల పాపల కేరింతల నడుమ ఉట్టి కొట్టి ఆనందోత్సాహాలతో శ్రీ కృష్ణష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తిని రాజేశం,ఉపసర్పంచ్ కాటిపల్లి రాజశేఖర్, ఎంపీటీసీ శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాద తిరుపతి, శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షులు ముద్దం నరేష్, గనవెని అశోక్, సంఘం సభ్యులు మహేష్ ,రాజేష్ ,రాజు, సతీష్, సురేష్,సుందర్, మల్లేష్, మల్లయ్య గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సౌందర్య లహరి, కృష్ణాష్టమి జరుపుకున్న సీఫెల్ కాలనీ వాసులు








మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీ మహిళలు సౌందర్య లహరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సౌందర్య లహరి కార్యక్రమంలో భాగంగా 101 పద్యాలతో దేవీ మహా త్రిపుర సుందరిని కీర్తిస్తూ స్తోత్రం చేసారు. సౌందర్య లహరిలోని ప్రతీ పద్యం జ్ఞానం, ధైర్యం, విజయాన్ని అందిస్తుందని తెలిపారు. సౌందర్య లహరి పూర్తి కాగానే మహిళలందరినీ చీరలు పంపిణీ చేసి అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కాలనీలోని బాల బాలికలకి కృష్ణుడు రాధ దుస్తులు ధరింపజేసి, భక్తి పాటలు, నృత్యం, పాటలతో జన్మాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీమతి జ్యోతి కాశీనాథుని (సీఫెల్ కాలనీ షీ టీమ్స్ ప్రెసిడెంట్) నిర్వహించారు. వీరు ఈ కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కాలనీ మహిళలు, షీ టీం సభ్యులతో పాటు కాలనీ అధ్యక్షులు సుభాష్, కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఈనెల 9వ తేదిన జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. ఈ నెల 9 న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ వెల్లడించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

# ప్రజలపై ప్రభుత్వ ఫీజు భారం



**- ఇళ్ల క్రమద్ధీకరణలో అధికార యంత్రాంగం విఫలం**

**- ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్ పై నియామకం**

**- అవగాహన లేకుండా ఫైల్స్ వెరిఫై చేస్తున్న సర్కారు ఉద్యోగులు**

**- లబ్దిదారులకు ఫోన్ చేయకుండానే అప్లికేషన్ల తిరస్కరణ**

**- తీవ్ర ఆందోళనలో దరఖాస్తుదారులు, కుటుంబ సభ్యులు**

(తేజ వ్యాస్ బెస్త-
ప్రశ్న న్యూస్ బ్యూరో)

ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి, ఆయా ఇళ్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం జీఓ 58, 59లకు గతంలోనే నోటిఫికేషన్లు విడుదల చేసింది.
అయితే దరఖాస్తుదారులు మీ సేవల ద్వారా రూ.1300 రుసుంను సమర్పించుకుని వ్యయప్రయాసాలకు ఓర్చి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే క్రమబద్ధీకరణ ప్రక్రియను చేపట్టేందుకు రెవెన్యూ శాఖలో సరిపడ అధికార యంత్రాంగం లేదు. ఇందుకోసం ప్రభుత్వం ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్ పై సిబ్బందిని బదలాయించినట్లు చర్చ జరుగుతోంది. ఈ మేరకు ఆయా శాఖల వారికి రెవెన్యూ, ఇళ్ల స్థలాలపై సరైన అవగాహన లేకుండా మెలగడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల ద్వారా సంబంధిత ఇంటి స్థలాన్ని సందర్శించి, వాటి వివరాలను సరైన క్రమపద్ధతిలో నమోదు చేసుకుని, అర్హత మేరకు వారికి ఇళ్ల పట్టాను అందించాలని జనం కోరుతున్నారు. తమకు తెలియకుండానే, తహసీల్దార్ కార్యాలయం నుంచి సమాచారం ఇవ్వకుండానే దరఖాస్తులను రిజక్ట్ చేయడంపై మండిపడుతున్నారు.

**ఉదాహరణ :**

ఓ వ్యక్తి ఉప్పల్ ఎమ్మార్వో (తహసీల్దార్) కార్యాలయానికి జీఓ 58,59 కింద దరఖాస్తు చేసుకున్నారు. ఫీల్డ్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయకుండానే సదరు దరఖాస్తుదారుడి ఫైల్ తిరస్కరిస్తున్నారు. మరోవైపు లబ్దిదారుడికి ఫోన్ చేసి స్థలాన్ని పరిశీలించాల్సి ఉన్నా చేయట్లేదు. ఒకవేళ దరఖాస్తుదారుడికి ఏ కారణం చేతనైనా ఫోన్ కలవకపోయినా ఫైల్ ను నిర్మోహమాటంగా తిరస్కరిస్తున్నారు. కనీసం తిరస్కరణకు గురైన సమాచారం సైతం లబ్దిదారుడికి అందటం లేదు. ఫలితంగా మరోసారి అప్లై చేసుకునేందుకు అవకాశం లేకుండా పోతోంది. ఈ క్రమంలోనే క్రమబద్ధీకరణ జరగకుండాపోతోంది. ఓ వైపు బాధిత కుటుంబం నిర్ణీత రుసుం చెల్లించి ఆర్థికంగా చితికిపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం తన ఖజానాను నిండుగా నింపుకుంటోందని ప్రజలు సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఏ జీఓ దేనికి :**

జీఓ నెం. 58 : 125 గజాలలోపున్న భూమిలో ఇల్లు నిర్మించుకున్న పేదలకు ఎటువంటి రుసుం వసూలు చేయకుండా ఉచితంగానే యాజమాన్య హక్కులను ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తోంది.

జీఓ నెం. 59 : 125 నుంచి 250 గజాల వరకు భూమి ఉంటే, రిజిస్ట్రేషన్ విలువలో 50 శాతం, 250 నుంచి 500 గజాల వరకు ఉన్న భూమిలో రిజిస్ట్రేషన్ విలువలో 75 శాతం, అదే సమయంలో 500 గజాల కంటే ఎక్కువ స్థలంలో ఇళ్లు కట్టుకున్న వారు రిజిస్ట్రేషన్ విలువలో 100 శాతం రుసుమును చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాల్సి ఉంది.




**ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం..**

మరోవైపు జీఓ 58, 59ల ద్వారా తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు భారీగానే ఆదాయం సమకూరుతోంది. 2014 డిసెంబరు 31న తెచ్చిన ఈ జీవోల ద్వారా ప్రభుత్వం ప్రజల సంపదను కొల్లగొడుతోంది. క్రమబద్ధీకరణ కోసం చేసిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారించకుండానే చాలా మండలాల్లో, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఫైల్స్ తిరస్కరణకు గురవుతున్నాయి.

ఈ మేరకు వారి స్థలంలో వారే అర్హులుగా గుర్తింపు పొందేందుకు నానా యాతనలు పడాల్సి వస్తోంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 55 వేల దరఖాస్తులు రావడం గమనార్హం.

### ఖరీదైన ప్రాంతాల్లో కాసుల వర్షం

హైదరాబాద్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికరాబాద్, సంగారెడ్డి లాంటి ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువ ఎక్కువగా ఉంటుంది. రాజధాని ప్రాంతం కాబట్టి ఖరీదైన ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తులకు మార్కెట్ రేటు కంటే ఎక్కువగానే ప్రభుత్వం వసూలు చేస్తున్నట్లు దరఖాస్తుదారులు వాపోతున్నారు. జీవోల ప్రకారం ఫీజు వసూలు చేయకుండా అధికంగా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మేజర్ గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లా కేంద్రాలు, మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల వారీగా లబ్దిదారులను త్వరగా గుర్తించాలని, దరఖాస్తుదారుల అప్లికేషన్లను ఎటువంటి కారణం లేకుండానే తిరస్కరించే సిబ్బందిపై వేటు వేయాలని జనం డిమాండ్ చేస్తున్నారు. పాత స్లాబులను యథాతథంగా కొనసాగిస్తూనే ఖరీదైన ప్రదేశాలు, మునిసిపల్ కార్పొరేషన్లలో రిజిస్ట్రేషన్ నిమిత్తం చెల్లించాల్సిన మొత్తాలను అమాంతం పెంచేసి సర్కారు ఖజానా నింపుకుంటున్నట్లు ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# మాకు న్యాయం చేయండి

## జీ-పిఏటీ విద్యార్థుల అరణ్య రోధన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జీ-పిఏటిలో అర్హత సాధించిన విద్యార్థులకు జరుగుచున్న నష్టాన్ని నివారించేందుకు సహకరించాలని విద్యావేత్త డాక్టర్ నీరడి దినేష్, ఆవంచ అఖిల్ ఆద్వర్యంలో పలువురు విద్యార్థులు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చైర్మెన్ డాక్టర్ లింభాద్రిని కలిసి వినతి పత్రాన్ని అందచేసి తమ గోడును వెళ్ళ బోసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతు ఏఐసీటీఈ సంస్థ నిర్ణయం జీ-పిఏటి లో అర్హత సాదించిన విధ్యార్థులకు శాఫంగా పరిణమించిందని అసహణం వ్యక్తం చేసారు. జాతీయస్థాయిలో నిర్వహంచే జీ-పిఏటీ పరీక్షలలో ఉతీర్ణులైన వారికి ఏఐసీటీఈ సంస్థ వారు స్కాలర్ షిప్స్ ఇచ్చేవారని, అర్థాంతరంగా ఏకపక్షం నిర్ణయంతో స్కాలర్ షిప్స్ ఇచ్చేందుకు నివాకరించడంతో విద్యార్థులు సందిగ్ధంలో పడ్డారు. దీంతో జీ - పిఏటీ పరీక్షల్లో అర్హత సాదించి ఉస్మానియా, జేఎన్ టీయూ, కాకతీయ యూనివర్సిటీలతో పాటు పలు ప్రయివేట్ కళాశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థులకు తీవ్ర అవరోదంగా పరిణమించింది. పార్మసీ కళాశాలల నిర్మాణ సంస్థ అయిన పార్మసీ కౌన్సిల్ అప్ ఇండియా వెంటనే స్బందించి ఈ విద్యా సంవత్సరంలో జీ - పీఏటీ లో అర్హత సాధించిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ తో పాటు యూనివర్సిటీలలో ప్రవేశాలను కల్పించేలా సహకరించాలని, అలాగే విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్ రూ.12400/- నుండి 18000/- పెంచాలని, ప్రతి సంవత్సరం జీ-పీఏటి లో ఉతీర్ణత శాతాన్ని పెంచాలని పలువురు విద్యార్థులు డిమాండ్ చేసారు. దీనిపై స్పందించిన ఉన్నత విద్యాశాఖ చైర్మెన్ డాక్టర్ లింబాద్రి మాట్లాడుతు సమస్యను ప్రభుత్వం తరపున పార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కావ్య, ధీక్షా, సుస్మిత, కవిత,హర్ష పాల్గోన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త వైసిపి సీనియర్ నాయకులు పోనకా శివకుమార్ రెడ్డి

**- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోనకా దేవసేనమ్మ**





నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గురువారం గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లో పి. ఎస్. ఆర్ సంస్థలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న సాయి కుమారుడు శ్యామ్ జోయల్ మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొనిశ్యామ్ జోయల్ ప్రముఖ పారిశ్రామికవేత్త వైసిపి సీనియర్ నాయకులు పోనకా శివకుమార్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోనకా దేవసేనమ్మ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని వారిని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.

# భారతదేశ ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు

## జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ

**కర్నూలు :** భారతదేశ ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు, బహుజనుల ఆరాధ్య దైవాలు అయిన జ్యోతిబాపూలే సావిత్రిబాయిపూలే ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నే గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక సీనియర్ నాయకురాలు భారతమ్మ ఆధ్వర్యంలో జరిగిన విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, విగ్రహాల దాత, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాదాబాష,మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ మరియు కరుణాకర్ లు పాల్గొన్నారు. అనంతరం నక్కలమిట్ట శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు దాదాబాష , గ్రామపెద్దలు విష్ణువర్ధన్ రెడ్డి,సర్వేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ విరూపాక్షమ్మ లు కలసి మహాత్మా జ్యోతిభా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నక్కలమిట్ట శ్రీనివాసులు, పట్నం రాజేశ్వరి లు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయిపూలే జ్యోతిబాపూలే ల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి రోజును ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆధునిక భారతదేశంలోనే మొట్ట మొదటి సామాజిక ఉద్యమకారులు మహాత్మా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే అని, మహిళలను విద్యా వంతులుగా తీర్చిదిద్దేందు కు తన భార్యను ఉపాధ్యాయురాలు గా తీర్చిన ఘనత జ్యోతిభాపూలే గారిదేనని వారు కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిభాపూలే గారిని గురువులుగా ప్రకటించుకొని విద్యకు సంబంధించిన హక్కులు, రిజర్వేషన్లు, మరియు మహిళల హక్కులు అన్నీ కూడా రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదే విధంగా సావిత్రిబాయి పూలే జయంతి రోజున జనవరి 3 వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్పూర్తితో బహుజనులందరూ ముందుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రములో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు మహిళా ఐక్య వేదిక సభ్యులు ఈరమ్మ, ఈశ్వరమ్మ , ఖాసీంబీ రేవతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# విపక్షాలు తమ కూటమికి

## 'భారత్' అని పేరు పెట్టుకోవాలి

**- కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్**

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశం పేరును 'ఇండియా' నుంచి 'భారత్' గా మారుస్తుందంటూ వార్తలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఈ అంశం కాస్తా రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. కాగా, విపక్ష కూటమి 'ఇండియా' అని పేరు పెట్టుకోవడం వల్లనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశం పేరును 'భారత్'గా మార్చాలనుకుంటోందంటూ వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. ఈ మేరకు విపక్ష కూటమికి కీలక సూచన చేశారు.'విపక్షాలు తమ కూటమికి 'భారత్' అని పేరు పెట్టుకోవాలి. అప్పుడే అధికార పక్షం పేర్లు మార్చే వికృత క్రీడను ఆపేసే అవకాశం ఉంది. అందుకే ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు బదులు 'భారత్' అని అర్థం వచ్చే పేరు పెట్టుకోవాలి. భారత్ అంటే.. అలయన్స్ ఫర్ బెటర్‌మెంట్, హార్మనీ అండ్ రెస్పాన్సిబుల్ అడ్వాన్స్‌మెంట్ ఫర్ టుమారో" అని ఆయన వివరించారు.

# చవితి వేడుకలకు సిద్ధమవుతున్న వినాయక విగ్రహాలు





**బద్వేలు** వినాయక చవితి పండుగకు కడప జిల్లా బద్వేలు లో వినాయక విగ్రహాలు సిద్ధమయ్యాయి ఈనెల 18వ తేదీ వినాయక చవితి పండుగలు జరుపుకోవాలని పండితులు మరి మరి చెబుతున్నారు హిందువుల పండుగలలో వినాయక చవితి పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంది వినాయక స్వామి విగ్రహాలు తయారు చేసేందుకు రాజస్థాన్ చెందిన కళాకారులు ప్రతి ఏటా బద్వేలు వచ్చి స్వామి విగ్రహాలు తయారు చేస్తారు ఇది ఎప్పటి నుంచో జరుగుతుంది ఇప్పుడు కూడా అలాగే వివిధ రూపాల్లో తయారుచేసిన విగ్రహాలకు రంగులు అదుతున్నారు అన్ని విధాలుగా ఆకట్టుకుంటున్నాయి వినాయక చవితి పండుగను రంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు బద్వేలు పట్టణంలోనే దాదాపు 70 కి పైగా వినాయక స్వామి మండపాలు వెలుస్తాయి అలాగే బద్వేలు గోపవరం అట్లూరు పోరుమామిళ్ల బి కోడూరు కలసపాడు కాశి నాయన మండలాల్లో ప్రతి గ్రామంలో వినాయక స్వామి మండపాలు వెలుస్తాయి ఇది ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తుంది ఆనవాయితీని ఈసారి జరిగే పండుగ కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు బద్వేల్ లో తయారుచేసిన వినాయక స్వామి విగ్రహాలకు చాలామంది నిర్వాహకులు ఇప్పటికే అడ్వాన్సులు చెల్లించారు మరికొందరు నిర్వాహకులు నెల్లూరు హైదరాబాదుకు వెళ్లి భారీ వినాయక విగ్రహాలు తీసుకువస్తారు ప్రతి వినాయక చవితికి ఇలా జరుగుతూ వస్తున్నదే బద్వేల్ లో గతంలో కంటే ఈసారి వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాకులు ఇప్పటినుంచి అన్ని సన్నాహాలు చేస్తున్నారు ఏది ఏమైనా అప్పటికి బద్వేల్ లో జరిగే వినాయక చవితి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది

# మాగంటి దౌర్జన్యాలకు భయపడేది లేదు

**- బిజెపి నాయకురాలు కీర్తి రెడ్డి**

**హైదరాబాద్** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ దౌర్జన్యాలకు భయపడేది లేదని బిజెపి నాయకురాలు కీర్తి రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాగంటి అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రౌడీ లచే దౌర్జన్య కాండ కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఆయన చేసే తప్పిదాలను ప్రశ్నిస్తే సొంత పార్టీ నేతలు సైతం వదలకుండా కేసులు పెట్టించడమే కాకుండా దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. రాఖీ పండగ రోజు పోలీసులకు రాఖీ కట్టేందుకు వెళ్తే తనకు ఎఫ్ ఐ ఆర్ ను బహుమతిగా ఇచ్చారని అన్నారు. గూగుల్, యూట్యూబ్ వంటి వాటిల్లో సెర్చ్ చేస్తే మాగంటి దౌర్జన్య కాండే దర్శనమిస్తుందని, వాటిపై కూడా కేసులు పెడతారా అని నిలదీశారు.ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలలో తీవ్ర అవినీతి అక్రమాల పాల్పడుతున్నారని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి దళిత బందు ఇచ్చారని ఆరోపించారు. నియోజకవర్గ మత్తులో మునిగి తేలుతుందని, ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. మాగంటి మీ విద్యార్హతలు ఏమిటి అని నిలదీశారు. 2014లో డిగ్రీ పూర్తి చేసినట్లు ఎలక్షన్ కమిషన్ కు అఫిడవిట్ లో పొందుపరిచిన మాగంటి అనంతరం జరిగిన ఎన్నికల అఫిడవిట్ లో ఇంటర్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారని అన్నారు. నియోజకవర్గంలో రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు చర్యలు తీసుకోరా, వారికి ఎలాంటి కౌన్సిలింగ్ ఇవ్వరా అని అడిగారు. మాగంటి అక్రమాలపై దశలవారీగా సాక్షాలతో సహా బయట పెడతానని కీర్తి రెడ్డి తెలిపారు.

# టికెట్ ఇస్తామన్నారాని సీనియర్లు

మంది దరఖాస్తు చేసుకోకపోతే ఇవ్వరా అన్న పట్టుదలతో ఉన్నట్లుగా చెబుతున్నారు. అలాంటి ఈగోకు పోవాల్సిన అవసరం లేదని పార్టీ విధానం ప్రకారం వెళ్లాలన్న బుజ్జగింపులు సీనియర్లకు వెళ్తున్నాయి.

## సనాతన ధర్మం వివాదంతో విపక్ష కూటమిలో విభేదాలు.?

డిఎంకేతో దూరం పాటిస్తోంది. అన్ని మతాలనూ గౌరవిస్తామని తేల్చి చెబుతోంది. "ఎందుకొచ్చిన తలనొప్పి" అని ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తోంది. పైగా ఇప్పటికే బీజేపీ డిఎంకే పార్టీ సిద్ధాంతాన్ని కాంగ్రెస్‌కీ అంటగట్టే ప్రయత్నం చేస్తోంది. ఇది ఫైనల్‌గా పార్టీ క్రెడిబిలిటీని డ్యామేజ్ చేస్తుందని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. అందుకే ఆ పార్టీ ప్రతినిధులు వరుస పెట్టి ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారు. చాలా క్లారిటీగా తమ స్టాండ్ ఏంటో వివరిస్తున్నారు.మాకు అన్ని మతాలూ సమానమే. ఏ మతాన్ని కూడా చిన్నచూపు చూడాల్సిన పని లేదు. భారత రాజ్యాంగం కూడా దీన్ని ఒప్పుకోదు. అన్ని మతాలనూ సమానంగా చూడడమే కాంగ్రెస్ సిద్ధాంతం. విపక్ష కూటమిది కూడా ఇదే అభిప్రాయం అని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేడా అన్నారు. మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే కూడా ఈ వివాదంపై స్పందించారు. అంబేడ్కర్ చూపిన బాటలోనే తామూ నడుస్తున్నామని, అన్ని మతాలూ ఒక్కటే అని తేల్చి చెప్పారు. సర్వ ధర్మ సమాభవ అని అంబేడ్కర్ చెప్పారు. అంటే అన్ని మతాలూ ఒక్కటే. ఈ విషయంలో మా స్టాండ్ చాలా క్లియర్‌గా ఉంది. ఏ మతాన్ని కించపరచాలని కానీ, ఒకరి మనోభావాలు దెబ్బతీయాలని కానీ కాంగ్రెస్ ఎప్పటికీ అనుకోదన్నారు.

### చీలికలు తప్పవా.?

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, అన్ని మతాలనూ సమానంగా గౌరవిస్తామని స్పష్టం చేశారు. ఇండియా కూటమిలో ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా స్టాలిన్ వ్యాఖ్యల్ని ఖండించారు. అతనికి ఇంకా అనుభవం లేదని, ఎలా మాట్లాడాలో తెలియదని అన్నారు. ఇలా అన్ని పార్టీలూ సెల్ఫ్ డిఫెన్స్‌లో పడ్డాయి. వీలైనంత వరకూ ఈ వివాదం నుంచి బయట పడాలని చూస్తున్నాయి. కానీ డిఎంకే మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ వివాదం కూటమిలో చీలికలు తీసుకొస్తుందా అన్న అనుమానాలకూ తావిస్తోంది.

# భారత్-ఆసియాన్ సహకారానికి 12 అంశాలు ప్రతిపాదించిన ప్రధాని

ఆసియా శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ ఘాటుగా స్పందించారు. ఆసియాన్-భారత్ కేంద్రీకృతానికి, ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ దృక్పథానికి భారతదేశం సంపూర్ణ మద్దతు ఇస్తుంది" అని ప్రధాన మంత్రి మోడీ చెప్పారు. అంతేకాదు "అంతర్జాతీయ చట్టం అన్ని దేశాలకు సమానంగా వర్తించేలా చేయాలని సూచించారు. అంతే కాదు "ప్రస్తుతం ప్రపంచంలో క్లిష్ట పరిస్థితులు, అనిశ్చిత పరిస్థితులున్నాయని ఉగ్రవాదం, తీవ్రవాదం, భౌగోళిక రాజకీయ సంఘర్షణలు మనందరికీ పెద్ద సవాళ్లు" అని ఈ సదస్సులో పాల్గొన్న ఇతర దేశాల నాయకులతో అన్నారు. అంతేకాదు మన చరిత్ర, భౌగోళిక శాస్త్రం భారత్, ఆసియాన్‌లను కలుపుతాయని ప్రధాన మంత్రి మోడీ చెప్పారు.

# ఎన్నికల వేళ పిట్టలదొర వింతలు

మండిపడ్డారు. పాలమూరు ఓట్లు దక్కించుకునేందుకు అగచాట్లు పడుతున్నారని దొర.సగం పనులే కాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవాలు చేయడమేమిటని షర్మిల సోషల్ మీడియాలో ప్రశ్నించారు. పూర్తేగాని రిజర్వాయర్లకు పూజలు కాలువలు తవ్వకుండనే ఊరూరా ఉత్సవాలు ఏమిటని ఆమె ప్రశ్నించారు. రీ డిజైన్ పేరిట దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. కమీషన్లు ఇచ్చే కాళేశ్వరంలో లక్ష కోట్లు కుమ్మరించి, పాలమూరుకు శఠగోపం పెట్టారన్నారు. పనులు ఆగిపోయిన ప్రాజెక్టును ఎన్నికల కోసం నామమాత్ర పనులు చేపట్టి, ప్రాజెక్టు మొత్తం పూర్తయిందనే భ్రమను సృష్టిస్తున్నారని.. పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 50 శాతం కూడా కాలేదని షర్మిల స్పష్టం చేశారు. ప్రాజెక్టు పరిధిలో ఉన్న 4 రిజర్వాయర్లలో తట్టెడు మట్టీ తీయలేదన్నారు. లక్ష్మీదేవిపల్లి 6వ రిజర్వాయర్ అతి గతి లేదు కేవలం అంజనాపూర్ మొదటి రిజర్వాయర్ లో 90 శాతం పనులే పూర్తి చేసి ప్రాజెక్ట్ మొత్తం కట్టినట్లు కలరింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. నార్లాపూర్ వద్ద 9 మోటార్లకు గాను ఒక్కటే వాడుకలోకి తెచ్చార్నారు. భూనిర్వాసితులకు అణాపైసా సాయం అందలేదు. కాలువలకు భూసేకరణ కూడా పూర్తి కాలేదన్నారు. ఇదీ పాలమూరు ప్రాజెక్టుపై కేసీఆర్ చిత్తశుద్ధి అన్నారు.ఇంత పనితనానికి గ్రామాల్లో సంబురాలు చేయాలా అని ప్రశ్నించారు. కృష్ణా జలాలు ఊరూరా చల్లాలంటున్నారని తొమ్మిదేండ్లుగా పాలమూరు ప్రజలను మోసం చేసినందుకు ప్రభుత్వానికి చేయాల్సింది విజయయాత్ర కాదు. పాడెయాత్ర అని మండిపడ్డారు. పాలమూరు పల్లెల్లో చేయాల్సింది సంబురాలు కాదు.మీ బందిపోట్లకు బడితే పూజలన్నారు. వైఎస్ హయాంలో 35 వేల కోట్లతో పూర్తి చేయాలనుకున్న ప్రాజెక్టును కేసీఆర్ కమీషన్ల కోసం రూ.55 వేల కోట్లకు పెంచినా పూర్తి చేయలేకపోయారని ఇది పూర్తిగా ఎన్నికల స్టంటే కానీ పాలమూరు మీద ప్రేమ మాత్రం కాదన్నారు. దక్షిణ తెలంగాణలో డిపాజిట్లు దక్కవన్న సర్వేలతో దొరకు భయం తప్ప నీళ్లు ఇవ్వాలన్న సోయి లేదని ఆరోపించారు. పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టును 21 ప్యాకేజీలుగా విభజించి పనులు చేస్తున్నారు. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉదండాపూర్, లక్ష్మీదేవిపల్లి వద్ద రిజర్వాయర్లు నిర్మిస్తున్నారు. మొదటి ప్యాకేజీలో నిర్మిస్తున్న నార్లాపూర్రిజర్వాయర్పనులు ఇంకా 30శాతం పెండింగ్లో ఉన్నాయి. శ్రీశైలం బ్యాక్వాటర్ ఆధారంగా నార్లాపూర్పంప్హౌస్నుంచి నీటిని ఎత్తిపోయాలి. ఇక్కడ తొమ్మిది మోటార్లు (ఒక్కొక్కటి 145 మెగావాట్లు) ఏర్పాటు చేయాల్సి ఉండగా, ప్రస్తుతానికి ఒక్కటే సిద్ధం చేశారు. ఈ మోటారునే ఈ నెల16న సీఎం కేసీఆర్ ఆన్ చేయనున్నారు. మోటార్ ఆన్చేసిన తర్వాత రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నార్లాపూర్ రిజర్వాయర్లోకి నీటిని లిఫ్ట్ చేస్తారు. అక్కడి నుంచి మెయిన్ కెనాల్ ద్వారా ఏదులకు నీటిని తరలించాల్సి ఉంది. కానీ, మధ్యలో మెయిన్ కాలువ పనులు పెండింగ్లో ఉన్నాయి. అందుకే విపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

# కొంతమంది పోలీసుల వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు

లేదని వాపోయారు. అని అగ్నికుల క్షత్రియులు లోకేష్‌కు వివరించారు.ఈ సందర్భంగా లోకేష్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీ మత్స్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉండేదన్నారు. జగన్ సీఎం అయ్యాక ఏపీని ఫినిష్ ఏపీగా మార్చేశారని విమర్శించారు. తాను పాదయాత్ర చేసిన 207 రోజులు జగన్ పెట్టిన ఫిష్ ఆంధ్రా పాయింట్లు మూతబడే ఉన్నాయన్నారు.ఆయన ఇంకా మాట్లాడుతూ 'చెరువులను పెత్తందారులకు అప్పజెప్పేందుకు జీఓ 217ను తెచ్చారు. మేం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఈ జీఓ 217ను రద్దు చేసి మత్స్యకారులకే చెరువులు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. టీడీపీ అధికారంలో ఉండగా 75శాతం సబ్సిడీతో బోట్లు, వలలు ఇచ్చాం. మేం అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు జగన్ రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తాం. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌కు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం' అని అన్నారు.

'జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక విదేశీ విద్యా పథకం రద్దు చేశారు. కానీ తన పిల్లలు ఇద్దర్నీ విదేశాల్లో చదివిస్తున్నారు. పేదోళ్ల బిడ్డలు విదేశాల్లో చదవకూడదన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారు. 2014-19 మధ్యలో ముగ్గురికి ఎమ్మెల్యే సీట్లు ఇచ్చాం. 2019లో ఓ వ్యక్తి విశాఖలో గెలిచి పార్టీ నుంచి ఫిరాయించాడు. నాయకులను తయారుచేసే పార్టీ టీడీపీ. మేం అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు ఇస్తాం. మత్స్యకారులను ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్తాం' అని అన్నారు.'మేం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 2026 కల్లా ఫిషింగ్ హార్బర్‌ను కట్టే బాధ్యతను తీసుకుంటాం.

ఆలయ ట్రస్టు బోర్డుల్లో జరుగుతున్న అవకతవకలను సరిచేస్తాం. వైసీపీ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టేలా చేస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక బటన్ సంక్షేమం కాకుండా సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తాం. మేం అధికారంలోకి వచ్చాక సైకో జగన్ నిలిపేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. వైసీపీ నాయకులు మాపై అక్రమ కేసులు పెట్టి మా వలంటీర్లను జైళ్లకు పంపి రాక్షసానందం పొందుతున్నారు' అంటూ లోకేష్ మండిపడ్డారు. ఆయన ఇంకా మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే అనుచిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశామంటూ నాకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. కొంతమంది పోలీసుల వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తోంది. జగన్మోహన్ రెడ్డి అగ్నికుల క్షత్రియులకు చేసిన అన్యాయంపై తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్సీపీలో హై టెన్షన్

పార్టీ నాయకులు మాత్రం ఉత్కంఠంగా జగన్ రాక కోసం ఎదురు చూస్తున్నారు. జగన్ విదేశాల నుండి వచ్చిన తరువాత కూడ్గా ఒకటి రెండు రోజులు రెస్ట్ తీసుకునే అవకాశం ఉందని కూడ్గా పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే, ఇదే సమయంలో ఎన్నికలకు సంబంధించిన ప్రణాళికలు కూడ్గా రెడీ అవుతున్నాయని చెబుతున్నారు. జగన్ విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన తరువాత ఆయన దృష్టి అంతా ఎన్నికల పైనే ఉంటుందని అంటున్నారు.

### కేంద్రం నిర్ణయానికి అనుగుణంగానే

రాష్ట్రంలో ఎన్నికలతో పాటుగా దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికలపై కూడా ఇప్పుడు పెద్ద చర్చే జరుగుతుంది. ఎన్నికలకు సంబంధించిన వ్యవహారంలో కేంద్రం తీసుకునే నిర్ణయానికి వైఎస్ఆర్ సీపీ కూడా కట్టుబడి ఉంటుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందులో భాగంగానే జమిలి ఎన్నికలు జగన్ సై అంటారని, విదేశీ పర్యటన నుంచి తిరిగొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశం జరుగుతుందని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడు నెలలు సమయం ఉంది. అయినప్పటికి ఎడాది ముందు నుంచే ఎన్నికలకు సంబంధించిన ఫీవర్ రాష్ట్రంలో పెరిగిపోయింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధంతో పాటుగా, దాడులు, ప్రతి దాడులు కూడా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా అవసరం అయితే ముందుగానే ఎన్నికలకు వెళ్లేందుకు కూడా అవకాశాలు లేకపోలేదనే ప్రచారం కూడా పార్టీ లో జరుగుతుంది.

### అటు ఐటీ నోటీసులు వ్యవహారం

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేత, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుపై ఇప్పటికే ఐటీ నోటీసులు కేంద్రంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎదురు దాడి ప్రారంభించింది. అవినీతి ఆరోపణల వేళ కనీసం చంద్రబాబు బదులు ఇచ్చేందుకు కూడా ముందుకు రాకపోవటం, ఆయన అవినీతికి అద్దం పడుతుందనేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిప్రాయంగా కనిపిస్తోంది. వరుసగా పార్టీ కీలక నేతలు, మంత్రులు కూడా చంద్రబాబు ను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. రాజధాని పేరుతో అవినీతికి పాల్పడిన వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ నోటీసులు ఇస్తే వాటిని దాచి పెట్టటంతో పాటుగా బదులు ఇవ్వటానికి కూడా ఇష్టపడకపోగా, ఎదురు ప్రశ్నించడం ద్వారా చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది.

### అటు లోకేష్ యువగళం

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర కూడా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకంగా మారింది. లోకేష్ యువ గళం యాత్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని అందులో భాగంగా యాత్రను అడ్డుకొని, దాడులకు పాల్పడుతున్నారని తెలుగు దేశం పార్టీ ఫైర్ అవుతుంది. అయితే ఇదే సమయంలో పోలీసులు కూడా తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులపైనే కేసులు బనాయిస్తున్నారు. అనుమతి తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా యువ గళం పాదయాత్ర నిర్వహిస్తుంటే, అడ్డుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను వదిలి పెట్టి తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులపై కేసులు పెట్టటంపై తెలుగు దేశం నేతలు సీరియస్ గా రియాక్ట్ అవుతున్నారు. ఈ మేరకు డీజీపిని కలిసి కూడా ఫిర్యాదు చేశారు. మెత్తం మీద జగన్ విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చిన తరవాత కీలక నిర్ణయాలు ఉంటాయని , అందులో భాగంగానే రాజకీయ వ్యూహాలు తెర మీదకు వస్తున్నాయని పొలిటిక్ సెక్టార్స్ లో టాక్ నడుస్తోంది.

# ఇక ఢిల్లీలోనే కసరత్తు

పార్టీ వెలువరించనున్నట్లు సమాచారం. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ దరఖాస్తులపై ఇప్పటి వరకు తాము చర్చించిన అంశాలను స్క్రీనింగ్ కమిటీ ముందుంచింది. అయినా స్క్రీనింగ్ కమిటీ ప్రత్యేకంగా పీఈసీ సభ్యులతో మరోసారి అభిప్రాయాలు తీసుకుంది.కమిటీకి వచ్చిన అభిప్రాయాలపై సమగ్రంగా చర్చించింది. తుదకు ప్రతి నియోజకవర్గం నుంచి మూడు పేర్లను ఖరారు చేసేందుకు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీకి అందించనుంది.సెప్టెంబర్ మూడోవారంలో కాంగ్రెస్ మొదటి జాబితా విడుదల చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ రెండోవారంలో రెండో జాబితా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నది. ముందుగానే అభ్యర్థులు అందర్నీ ప్రకటించాల్సి ఉన్నా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయ వ్యూహాలను గుర్తించడం కకష్టం కాబట్టి అందర్నీ ప్రకటించకపోవడం మంచిదనే నిర్మయానికి వచ్చారు. అభ్యర్థుల్ని ప్రలోభపెడితే.. పార్టీ పరిస్థితి వీక్ అయిపోతుందని లొంగిపోయేవారిని అభ్యర్థులుగా ఎంపిక చేస్తే ఇక గెలిచిన తర్వాత వారు పార్టీలో ఎందుకు ఉంటారన్న చర్చ జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితి రానీయకుండా మెజార్టీ నియోజకవర్గాల్లో లిస్టును ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాతనే ప్రకటించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే నియోజకవర్గాల్లో తిరుగులేని నేతలుగా ఉండి పార్టీ కోసం మొదటి నుంచి పని చేస్తున్న వారికి మొదటి జాబితాలోనే చోటు కల్పించి గౌరవం ఇవ్వాలనుకుంటున్నారు. జమిలీ ఎన్నికల గురించి దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోంది. బీజేపీ వ్యూహం ఏమిటన్నది తేలిన తర్వాత అభ్యర్థుల జాబితా బయటకు రానుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తర్వాతే అసలు నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

# తెలంగాణలో తగ్గిన వరిసాగు

విస్తీర్ణానికి గాను 59,66,886 ఎకరాల్లో అంటే 119 శాతం ఎక్కువగా వరినాట్లు పడ్డట్లు అధికారులు వెల్లడించారు. గత సంవత్సరం 61,30,584 ఎకరాల్లో వరి సాగు కాగా.. ఈ సంవత్సరం 1,63,698 ఎకరాలు తక్కువగా సాగు అయినట్లు అధికారులు తెలిపారు. పత్తి 50,59,225 ఎకరాల లక్ష్యానికి గాను 44,78,724 ఎకరాల్లో సాగు అవుతోంది. అంటే 88 శాతమే పత్తి సాగులోకి వచ్చింది. మెదక్, మహబూబాబాద్, కుమురంభీం, ఆసిఫాబాద్, జగిత్యాల, జనగామ, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, యాదాద్రి, సంగారెడ్డి, సిద్దిపేట, భద్రాద్రి, వికారాబాద్, నారాయణపేట జిల్లాలు సాగు లక్ష్యాన్ని అధిగమించాయని వ్యవసాయ శాఖ తెలిపింది.జగిత్యాల జిల్లాలో ఈ సీజన్ లో రికార్డు స్థాయిలో వరిపైరు సాగులోకి వచ్చింది. రాష్ట్రంలోని జిల్లాల పరంగా జగిత్యాల జిల్లా వరిసాగులో 5వ స్థానంలో నిలిచిందని డీఏవో సురేష్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సాధారణం కన్నా 40 శాతం ఎక్కువగా వర్షాలు కురిశాయి. తొలిదశలోని పత్తి, సోయా, మక్క తదితర ఆరుతడి పంటలను కోల్పోయిన చాలా మంది రైతులు ఆరుతడి పంటలను తీసి వేసి మళ్లీ వరి నాట్లు వేశారు. సమృద్ధిగా వర్షాలు కురవడం, భూగర్భ జలమట్టం పైకి రావడం, శ్రీరాంసాగర్ కాలువ నీరు రావడం, వరద కాల్వలో నిండుగ నీరు ఉండటంతో ఈ నెల మొదటి వారం వరకు కూడా వరినాట్లు వేశారు. పరిస్థితులు అనుకూలించడంతో అన్ని పంటల విస్తీర్ణం గత సంవత్సరం వానాకాలంతో సమానంగా గరిష్ఠానికి చేరడంతో పరిస్థితులు అనుకూలించాయి.

రాష్ట్రంలో 24.75 శాతం సజ్జలు, 18.48 శాతం రాగులు, 15.59 శాతం ఉలవలు, 13.35 శాతం బొబ్బర్లు, 6.009 శాతం పొద్దు తిరుగుడు, కొర్రలు, సామలు వంటి చిరు ధాన్యాలు 10.98 శాతం సాగు అయినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. మెదక్ లో 122.8 శాతం మహబూబాబాద్ లో 111.99 శాతం, ఆసిఫాబాద్ 109.46 శాతం, జగిత్యాల జిల్లాలో 106.84 శాతం, జనగామలో 106.42 శాతం, నిజామాబాద్ లో 105.60 శాతం, ఆదిలాబాద్ లో 104.49 శాతం, నిర్మల్ లో 103.02 శాతం, యాదాద్రి 103.99 శాతం, సంగారెడ్డిలో 102.56 శాతం, సిద్దిపేటలో 101.31 శాతం, భద్రాద్రిలో, వికారాబాద్ లో 100 ఇలా ఈ జిల్లాలన్నీ 100 శాతానికి పైగా లక్ష్యాన్ని సాధించాయి. రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలు 75 శాతం లక్ష్యం చేరగా మిగతావి వంద శాతానికి చేరువగా ఉన్నాయి. అలాగే రాష్ట్రంలో ఆగస్టులో చివరి నాటికి 208.4 మిల్లీ మీటర్ల వర్షపాతానికి 79.7 మిల్లీ మీటర్ల వర్షమే పడింది. గత నెలలో 62 శాతం లోటుగా ఉందని తెలిపింది.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**కాకినాడ** కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.ఈ.ఓ గణేష్ బాబు ఆధ్వర్యంలో గురు పూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు హాజరయ్యారు.

కాకినాడ రూరల్ మండలం నుండి ఉత్తమ ఉపాధ్యాయులను కన్నబాబు ఘనంగా సత్కరించారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సరస్వతి దంపతులను సత్కరించి సన్మాన పత్రన్ని అందజేశారు. కాకినాడ రూరల్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శేషకుమారి, రత్నమాల, సుమంగళి, విజయలక్ష్మి, శేషమాంభ లను సన్మానించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ప్రత్యక్షంగా ప్రతి ఒక్కరి జీవితంలో గురువు ఉంటారు. దేవుడు మనకు కనిపించడు దేవుడు రూపంలో మనల్ని నడిపించే ముగ్గురు వ్యక్తులు తల్లి, తండ్రి , గురువు మాత్రమే అని అన్నారు. సరైన గురువు లభించినవారు వారి జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకుంటారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారని, ఉపాధ్యాయులకి ఏటువంటి సమస్యలు వచ్చిన తను అండగా ఉంటానని కన్నబాబు అన్నారు

# ఒకేసారి ఏపీ - తెలంగాణ ఎన్నికలు

కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. కేంద్రం జమిలికి అనుగుణంగా నిర్ణయం తీసుకున్నా తక్షణం అమలుకు సాధ్యం కాదనే వాదన ఉంది. అయితే, ఎన్నికల సంఘానికి మాత్రం ఎన్నికల నిర్వహణాధికారం పైన ప్రత్యేక అధికారాలు ఉన్నాయి. అందులో భాగంగా ఆరు నెలలు ముందు ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశాలు ఉన్నాయంటూ తాజాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ చేసిన వ్యాఖ్యలతో ముందస్తు ఖాయమా అనే చర్చ మొదలైంది. ఈ సమయంలోనే తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ముఖ్య నేతలు ఆసక్తికర అంశాలను ప్రస్తావిస్తున్నారు.

### బీజేపీ నుంచి సంకేతాలు

తెలంగాణలో జనవరిలో కొత్త అసెంబ్లీ కొలువు తీరాల్సి ఉంది. అదే విధంగా ఏపీలో లోక్ సభతో పాటుగానే ఎన్నికలు జరగనున్నాయి. లోక్ సభకు ముందస్తు ఖాయమైతే అప్పుడే ఏపీలోనూ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు బీజేపీ నేతలు చెబుతున్న సమచారం మేరకు వచ్చే జనవరిలోనే లోక్ సభ ఎన్నికలు ఉంటాయని చెబుతున్నారు. లోక్ సభతో పాటుగానే ఏపీ, తెలంగాణ ఎన్నికలు అదే విధంగా మొత్తంగా 13 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉందని విశ్లేషిస్తున్నారు. ఇండియా కూటమిగా ఉన్న ప్రతిపక్ష కూమటి నేతలు ఇదే అంచనాతో ఉన్నారు. అదే జరిగితే రాజకీయ సమీకరణాలు ఒక్క సారిగా మారే అవకాశం కనిపిస్తోంది. ఇదే జరిగితే తెలంగాణలో ఒక నెల ఆలస్యంగా ఏపీలో రెండు నెలలు ముందుగా ఎన్నికలు జరగే పరిస్థితి ఉంటుంది.

### ఏపీ - తెలంగాణ ఒకే సారి జరిగేనా.?

2019 ఎన్నికల తరువాత ప్రధాని మోదీ అధ్యక్షత ఢిల్లీలో జమిలి ఎన్నికల నిర్వహణ పైన ప్రత్యేక భేటీ జరిగింది. ఆ సమయంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సుముఖత వ్యక్తం చేసారు. ఇప్పుడు బీజేపీ. ఇండియా కూటమి నేతలు అంచనా వేస్తున్నట్లుగా జనవరి ద్వితీయార్ధంలో లోక్ సభ..12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాలని నిర్ణయిస్తే రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే సారి ఎన్నికలు ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లోనూ ఎన్నికల వాతావరణం మొదలైంది. బీఆర్ఎస్ అభ్యర్దుల జాబితాను ప్రకటించింది. వైసీపీ నేతలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్దమని చెబుతున్నారు. అయితే, టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తుల రాజకీయం కీలకంగా మారనుంది. దీంతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో తీసుకొనే నిర్ణయాలపైన ఉత్కంఠ కొనసాగుతోంది.

# 'భారత్' కోసం అభ్యర్ధన వస్తే..

'తుర్కియే'గా మార్చుకున్న అంశాన్ని ఉదహరణగా పేర్కొన్నారు. 'తుర్కియే విషయంలో ఆ దేశ ప్రభుత్వం పంపిన అధికారిక అభ్యర్థనను స్వీకరించి సానుకూలంగా స్పందించాం అలాగే, ఏ దేశమైనా ఇలాంటి అభ్యర్థనలు పంపిస్తే వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం' అని హక్ తెలిపారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడం, విదేశీ అతిథులకు పంపిణీ చేయనున్న బుక్‌లెట్‌లపై ఇండియాకు బదులు భారత్ అని పేర్కొనడం.. ప్రధాని నరేంద్ర మోదీ ని కూడా 'ది ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని ప్రస్తావించడం వంటివి చర్యలతో ఇకపై 'ఇండియా' పేరు స్థానంలో ఇంగ్లీషులోనూ 'భారత్'గా మార్చే దిశగా మోదీ సర్కారు అడుగులు వేస్తోన్నట్టు ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఈ వ్యవహారంపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. విపక్ష కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టుకోవడంతోనే బీజేపీకి భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తాయి. అయితే, బీజేపీ సైతం వీటిని ధీటుగా తిప్పికొడుతోంది. రాజ్యాంగం ప్రకారం దేశం పేరు 'భారత్' అని ఉందని, అలా రాయడంలో తప్పులేదని సమర్థించుకుంటోంది. అటు ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందిస్తూ కేంద్ర మంత్రులకు పలు సూచనలు చేసినట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. జీ 20 సదస్సు గురించి మంత్రులతో సమావేశం సందర్భంగా పలు సూచనలు చేసినట్టు తెలుస్తోంది. 'భారత్' అంశంపై ఆచితూచి వ్యవహరించాలని, అనవరస వ్యాఖ్యాలను చేయొద్దని సూచించినట్లు సమాచారం. కేవలం జీ20 సదస్సు విజయవంతం చేయడంపై దృష్టిపెట్టాలని, అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మోదీ చెప్పినట్టు తెలుస్తోంది.

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుంది

## పాదయాత్రకు సంఘీభావంగా పాలకొల్లు బయలుదేరిన జ్యోతుల నెహ్రూ



**కాకినాడ** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాలకొల్లు జరుగుతున్న లోకేష్ యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలతో కలిసి జ్యోతుల నెహ్రూ బయలుదేరి వెళ్లారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ రాక్షస పరిపాలనపై సమరభేరి మోగించి రాష్ట్ర భవిష్యత్తు కోసం, భావితరాలకు బంగారు బాటలు వేస్తూ జననీరాజనాలతో ప్రశాంతంగా జరుగుతున్న పాదయాత్ర పై వైసీపీ అల్లరి ముకలు దాడి చేయడం దాడి చేసిన వారిని వదిలేసి ఈ పోలీసులుఅర్ధరాత్రి బేతపూడి యువగళం కేంప్ మీద పోలీసుల దాడి చేయడం. యువగళ్ళం వాలంటీర్ ల అరెస్ట్ చేయడం.పాదయాత్ర కు ఆటంకాలు..కవ్వింపులు..రాళ్ళదాడి చేసి..!తిరగబడితే పోలీసుల్ని అడ్డంపెట్టుకుని దాడులు హేయమైన చర్యని!పోలీసు వ్యవస్థ అరాచక వాదులకు అండగా నిలబడటం సహించరానిది.. అని అన్నారు. ఈ రాష్ట్రంలోరాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని ఆయన తీవ్రంగా ఖండించారు.కారకులయిన వారిని విధుల నుండి తొలగించే వరకు పోరాటం ఆగరాదు..! అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జంపన సీతారామచంద్ర వర్మ, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, చదరం చంటిబాబు, కన్నబాబు, జీను మణిబాబు, అడపా భరత్ బాబు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశి బాబు పైడిపాల సూరిబాబు,, బొల్లం రెడ్డి రామకృష్ణ, బస్వా చిన్న బాబు, కుర్ల చినబాబు, రేఖ బుల్లి రాజు, నలమహారాజు, గోడె బాల, యర్రం శెట్టి బాబ్జి, ఉంగరాల గణేష్, బోండా శ్రీనుబాబు, భోద్దిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# గుడి కూల్చివేత..ఉద్రిక్తత

**మదనపల్లె** హిందు దేవాలయలపై రెవెన్యూ అధికారులు కక్ష పూరితంగా వ్యవహరించి కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని మదనపల్లె మండలం కోళ్ళబైలు పంచాయతీ అమ్మచెరువు మిట్టవాసులు ప్రశ్నిస్తున్నారు.

అమ్మచెరువు మిట్ట పై ఎంతో వ్యయ ప్రయాసలతో భూమిని చదును చేసి గుడి నిర్మాణం చేపడితే స్థానికులకు సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం పై నిరసన వ్యక్తం చేసి జేసిబి వెళ్ళకుండా అడ్డుకున్నారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న కాలనీ వాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపి, స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి వారి అనుమతితో గుడి నిర్మాణం చేపట్టి మూడు నెలల క్రితం విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. ప్రతి అన్నదానం, భజనలు చేయడం జరుగుతోందన్నారు. దాతలు, భక్తుల విరాళాలతో గుడి నిర్మాణం జరుగుతున్న తరుణంలో విఆర్ఓ, ఆర్ఐ పోలీసులను వెంట పెట్టుకుని వచ్చి నిర్మాణ దశలో వున్న గుడిని తమకు సమయం ఇవ్వాలని కోరినా పట్టించుకోకుండా పైనుండి వత్తిడి వుందని చెబుతూ కుల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుల్చివేసిన గుడిని నిర్మించే వరకు జెసిబిని వదలమని అడ్డుకున్నారు.




## వినోదంగా సాగిన
# మిస్టర్, మిస్ పోలిశెట్టి

మూడేళ్ల విరామం తర్వాత అనుష్క నటించిన సినిమా కావడం.. 'జాతిరత్నాలు' వంటి విజయం తర్వాత నవీన్ పోలిశెట్టి చేసిన సినిమా కావడం.. నిర్మాణంలో రాజీ అంటూ తెలియని యూవీ క్రియేషన్స్‌వాళ్లు నిర్మించిన సినిమా కావడం.. ఈ కారణాలవల్ల ఈ సినిమాపై నిర్మాణంలోవున్నప్పట్నుంచీ అంచనాలు పెరిగాయి. నాన్నకు దూరమై బాధపడుతున్న అమ్మతో కలిసి పెరిగిన కూతురు అన్విత. ఈ కారణం చేత తనకు పెళ్లిపై సదాభిప్రాయం ఉండదు. పెళ్లి చేయాలని తల్లి ఎంత ప్రయత్నించినా అన్విత మాత్రం ఒప్పుకోదు. ఓరోజు తనకు తల్లి కూడా దూరమవుతుంది. ఉన్న ఒక్క తోడు దూరమవ్వడంతో అన్విత ఒంటరి తనాన్ని భరించలేకపోతుంది. అమ్మ చెప్పినట్టు పెళ్లి చేసుకుంటే, బయటనుంచి వచ్చే ఆ ప్రేమలో నిజం ఉంటుందో ఉండదో!? అనే భయం, అనుమానం. అందుకే అమ్మలేని లోటును అమ్మ అయ్యి తీర్చుకోవాలనుకుంటుంది. పెళ్లితో, శారీరక సంబంధంతో నిమిత్తం లేకుండా వైద్య సహాయంతో తల్లి కావాలని నిర్ణయించుకుంటుంది. తన నిర్ణయాన్ని గౌరవించి, సహకరించే వ్యక్తి కోసం వెతుకుతుంది. ఆ ప్రయత్నంతో తనకు స్టాండప్ కామెడీ చేసుకునే సిద్దూ తారసపడతాడు. విషయం చెప్పకుండా అతనితో స్నేహం చేస్తుంది. అతనేమో అన్వితను ప్రేమిస్తాడు. అన్వితకు కావాల్సింది కేవలం సిద్దూ స్పెరమ్. సిద్దూకి కావాల్సింది అన్విత. మరి తర్వాత ఏం జరిగింది? అనేది మిగిలిన కథ. జీవితం ఒక్కసారి చేదుని రుచిచూపిస్తే.. ఇక ఎదురయ్యే ప్రతి అనుభవం చేదుగానే ఉంటుందేమోనని భ్రమించే ఓ అమ్మాయి కథ ఇది. వివాహబంధం పేరుతో బయటనుంచి వచ్చే ప్రేమను నమ్మలేక తనలో తానే ప్రేమను వెతుక్కోవాలని తాపత్రయపడే ఓ అమాయక కూతురు కథ ఇది.. మొత్తంగా ఇది అన్విత కథ. దర్శకుడు సినిమా కథ పరంగా ప్రధాన పాత్ర అనుష్కది. ప్రధాన బలం మాత్రం నవీన్ పొలిశెట్టి. ఓ విధంగా అతనికిది టైలర్‌మేడ్ కేరక్టర్. దానికి తగ్గట్టే తనది స్టాండప్ కమెడియన్ పాత్ర కావడంతో సినిమా ఆద్యంతం నవ్విస్తూ అద్భుతంగా ఎంటర్‌టైన్ చేశాడు. ఒక్కసారి పరిచయమైతే వదులుకోలేని వ్యక్తులు కొందరుంటారు. అలాంటి వ్యక్తిగా కనిపిస్తాడు ఇందులో నవీన్ పోలిశెట్టి. సినిమా మొత్తాన్ని వీరిద్దరే భుజాలపై మోశారని చెప్పాలి. నవీన్ తండ్రిగా మురళీశర్మ కూడా బాగా మెరిశాడు.

## వరుస ఆఫర్లతో
# శ్రీలీల బిజీ

ఏ హీరోయిన్ కీ దక్కని అదృష్టం శ్రీలీలకు దక్కింది. వరసగా ఆఫర్లు ఆమెకు క్యూ కడుతున్నాయి. స్టార్ హీరో, యంగ్ హీరో అనే తేడా లేకుండా అందరి పక్కన ఛాన్స్ కొట్టేసింది. ఆమె ఎంపికైన సినిమాలన్నింటిలోనూ వరసగా నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. వాటిలో కొన్ని షూటింగ్స్ పూర్తి కాగా, అవి విడుదలకు రెడీ అవుతున్నాయి. విడుదలకు రెడీగా ఉన్న చాలా సినిమాల్లో శ్రీలీల హీరోయిన్ గా నటించింది. చాలా మంది హీరోలు తమ సినిమాలను పెద్ద పండగల సమయంలో విడుదల చేయాలని అనుకుంటూ ఉంటారు. ఆ సమయంలో విడుదల చేసి, మూవీకి పాజిటివ్ టాక్ వస్తే, కాసుల వర్షం కురవడం ఖాయం అని నమ్ముతుంటారు. పెద్ద హీరోల సినిమాలు దాదాపు పండలకే విడుదల అవుతాయి. ఇప్పుడు ఐదుగురు హీరోలు ఐదు పెద్ద పండలను టా÷-గ్గ్గ÷ట్ చేశారు. ఇప్పుడు ఐదు పండగలకు విడుదలయ్యే సినిమాల్లో హీరోలు మారినా, హీరోయిన్ మాత్రం శ్రీలీల కామన్. ఇలాంటి అరుదైన ఫీట్ ఏ హీరోయిన్ కి దక్కలేదేమో. ముందు వినాయక చవితి పండగకు స్కంద మూవీ విడుదల అవుతోంది. రామ్ హీరో కాగా, శ్రీలల హీరోయిన్. ఈ సినిమా బోయపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ంబెనీ ఖీ।జీట - బికినీ తో పిచ్చెక్కిస్తున్న హాట్ బ్యూటీ ఇక, ఆ తర్వాతి పండగ దసరా. ఈ పండగకు భగవంత్ కేసరి విడుదల అవుతుంది. ఈ మూవీ లో బాలకృష్ణ హీరోగా చేస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే, ఈ మూవీలో శ్రీలల కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె పాత్ర ఆధారంగానే సినిమా ఉంటుందని తెలుస్తోంది. కాజల్ మరో హీరోయిన్. ఆ తర్వాతి పండగ దీపావళి. ఈ పండగకు యంగ్ హీరో, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా ఆది కేశవ మూవీ విడుదల అవుతుంది. ఈ మూవీలోనూ హీరోయిన్ శ్రీలీలే కావడం విశేషం. ఇక, ఆతర్వాత క్రిస్మస్ పండగ రానుంది. ఆ సమయంలో నితిన్ ఎక్స్ ట్రాడ్నరీ మూవీ విడుదల అవుతుంది. ఈ మూవీలో నితిన్ సరసన శ్రీలీల నటిస్తోంది.





# జవాన్‌పై పెరిగిన అంచనాలు

## సినిమాపై పాజిటివ్ టాక్

జీరో సినిమాతో డిజాస్టర్ అందుకున్న బీటౌన్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ లాంగ్ గ్యాప్ తర్వాత పఠాన్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. ఎప్పుడొచ్చామన్నది.. కాదన్నయ్యా.. బుల్లెట్ దిగిందా లేదా అంటూ ఈ సినిమాతో మరోసారి తన స్టామినా ఏంటో బాక్సాఫీస్‌కు రుచి చూపించాడు. పఠాన్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తూనే.. తాజాగా జవాన్ సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. దీపికా పదుకొనే కీ రోల్ పోషించింది. మూవీ లవర్స్, ఫ్యాన్స్ అంచనాలకు తగ్గకుండా సినిమా సక్సెస్‌ఫుల్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో అర్థమవుతోంది. జవాన్ బాద్ షా నుంచి వచ్చిన మరో పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ అని.. స్క్రీన్‌ప్లే, అనిరుధ్ రవిచందర్ అందించిన బీజీఎం, షారుఖ్ ఖాన్ కిల్లింగ్ పర్‌ఫార్మెన్స్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లాయని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక దీపికాపదుకొనే, షారుఖ్ కాంబో అంటే మినిమం హిట్ గ్యారంటీ. ఎప్పటిలాగే జవాన్‌లో కూడా దీపికాపదుకొనే తన స్టన్నింగ్ యాక్టింగ్‌తో అదరగొట్టేసిందని, ఆమె పాత్రకు మరెవరూ న్యాయం చేయలేరని అంటున్నారు సినీ జనాలు.




# భారీ రేంజ్‌లో పుష్ప-2 షూటింగ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా,సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కతున్న సినిమా పుష్ప2. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందా అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వచ్చే ఏడాది మార్చిలో వచ్చే అవకాశం ఉందనే ప్రచారం అయితే జరుగుతోంది. కాగా, తాజాగా ఫ్యాన్స్ ఖుషీ అయ్యే ఓ వీడియో బయటకు వచ్చింది. పుష్ప2 లొకేషన్ నుంచి ఓ వీడియో ప్రస్తుతం బయటకు వచ్చింది. ఆ వీడియోలో ఒక పెద్ద ఓపెన్ ప్లేస్ ఉంది. అందులో కొన్ని వందల లారీలు ఉన్నాయి. పుష్ప మొదటి భాగం చూసినవారికి ఈ లారీలు ఎందుకు అనే ఓ క్లారిటీ వచ్చేస్తుంది. పుష్ప ఈ లారీల్లోనే ఎర్ర చందనం దుంగలను తలరిస్తూ ఉంటారు. కాగా, ఈ వీడియో చూసిన తర్వాత, సెకండ్ పార్ట్ ఏ రేంజ్ లో ఉంటుందో స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. మొదటి భాగంలో మించిన స్మగ్లింగ్ ఐడియాలను ఇందులో చూపించనున్నారనే విషయం అర్థమౌతోంది. పుష్ప మొదటి భాగంలో అల్లు అర్జున్ నటనతో పాటు, ఈ డిఫరెంట్ స్మగ్లింగ్ ఐడియాలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెకండ్ పార్ట్ అంతకు మించి ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక, పుష్ప మూవీలో అల్లు అర్జున్ నటను అందరూ ఫిదా అయిపోయారు. అందుకే ఏకంగా ఆయనకు జాతీయ ఉత్తమ నటుడి అవార్డు కూడా వచ్చింది. టాలీవుడ్ లో ఉత్తమ జాతీయ నటుడి అవార్డు అందుకున్న ఏకైక నటుడు అల్లు అర్జునే కావడం విశేషం.

## మమ్ముట్టి సినిమా
# పోస్టర్ విడుదల




మలయాళీ మెగాస్టార్ మమ్ముట్టి సినిమా వస్తోందంటే చాలు.. అటు మలయాళ ప్రేక్షకులతో పాటు.. ఇటు తెలుగు ప్రేక్షకులు అంచనాలు పెంచుకుంటారు. ఇక యాత్ర , ఎజెంట్ లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు ఈ మెగాస్టార్. మమ్ముట్టి నటిస్తున్న తాజా చిత్రం భ్రమయుగం భూతకాలం ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్ వదిలిన మేకర్స్ మమ్ముట్టి పుట్టినరోజు సందర్భంగా నేడు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ నుంచి మమ్ముట్టి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ లుక్‌లో మమ్ముట్టి చాలా భయంకరంగా కనిపిస్తున్నాడు. ఇక కేరళలోని చీకటి యుగాల నేపథ్యంలో ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తుంది.

# రెసిడెన్షియల్ జోన్‌లో అక్రమ షెడ్

- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విచ్చలవిడిగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు
- మామూళ్లు ఇస్తే ఏమైనా చేసుకోండి అంటూ వదిలేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- జనావాసాల మధ్య అక్రమ షెడ్లు నిర్మించ వద్దని కాలనీవాసుల విన్నపం
- రెసిడెన్షియల్ జోన్ ని కమర్షియల్ జోన్ గా మారుస్తున్న అవినీతి అధికారులు



(ఆర్ కె -ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)






బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ధనార్జన ధ్యేయంగా ప్రజాప్రతినిధులు అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు అందుకు తగ్గట్టుగానే స్థానిక ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి పాలన సాగుతోంది.గతంలో స్వయాన స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఇది రెసిడెన్షియల్ జోన్ కమర్షియల్ జోన్ కాదని అనేకసార్లు పొల్యూషన్ డిపార్ట్మెంట్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమ షెడ్లు వేయకుండా చర్యలు తీసుకుంటామని కూడా కార్పొరేటర్ స్థానికులకు హామీ ఇచ్చారు. కానీ షెడ్ల నిర్మాణాలు మాత్రం యదేచ్ఛగా కొనసాగుతున్నాయి

**మున్సిపల్ అధికారుల,ప్రజాప్రతినిధుల సహకారంతో**

అక్రమ నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని,జనవాసాల మధ్య అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటవ వార్డ్ పరిధిలోని రామకృష్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బహిరంగ బోడు పెట్టారు ఇది కేవలం రెసిడెన్షియల్ జోన్ దీన్ని కమర్షియల్ జోన్ గా మార్చవద్దని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ డివిజన్ రామకృష్ణ కాలనీ లో యదేచ్ఛగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి.కానీ అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల అవినీతి అధికారుల అండదండలు ఉండడంతోనే అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి.

## కార్పొరేటర్ మౌనం ఎందుకు.?



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒకటవ వార్డు పరిధిలో జరుగుతున్న అక్రమ షెడ్ పై కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ మౌనం వహించడం వెనుక అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ పరిధిలో షెడ్లు నిర్మించ వద్దని రామకృష్ణ కాలనీ రెసిడెన్షియల్ ప్రాంతం కాబట్టి ఇక్కడ షెడ్లు నిర్మించే వద్దని బోర్డు ఏర్పాటు చేసిన అవినీతి అధికారులు, కార్పొరేటర్, స్థానిక ఎమ్మెల్యే కానీవాసుల విన్నపాన్ని పక్కన పడేసి కాసులే లక్ష్యంగా అక్రమ షెడ్లను నిర్మించడం పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ పట్టించుకోకపోవడం అక్రమ షెడ్లను ప్రోత్సహించడం జరుగుతుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయమని కాలనీవాసులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కార్పొరేటర్ గతంలో షెడ్ల ఏర్పాటును ఆపివేస్తామని మీడియా ముందు గొప్పలు చెప్పారు కానీ అక్రమ షెడ్లు నిర్మాణం జరుగుతుంటే ఇప్పటివరకు కమిషనర్ కు కానీ కలెక్టర్ కానీ అక్రమ షెడ్లు నిర్మించిన వద్దని ఫిర్యాదు చేసిన పాపాన పోలేదు అంటే కార్పొరేటర్ సహకారం పూర్తిగా ఉందని ఆయన కనుసైగల్లోనే అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతుందని కానీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ షెడ్లని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## హోంగార్డులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి

- కిషన్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హోంగార్డు రవీందర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరం అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. డీఆర్డీఓ అపోలో ఆస్పత్రిలో హోంగార్డు రవీందర్ ను ఆయన ఈరోజు పరామర్శించారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ హోంగార్డు వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించారు. అలాగే హోంగార్డు వ్యవస్థలో శ్రమ దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ప్రతికూల పరిస్థితుల్లో వారు విధులు నిర్వర్తిస్తున్నారని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలని పేర్కొన్నారు. ప్రత్యేక బందోబస్తు సమయాల్లో ప్రత్యేక అలవెన్సులు కూడా ఇవ్వాలని సూచించారు. హోంగార్డులను క్రమబద్ధీకరిస్తామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆ మాట నిలబెట్టుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## దాసోజ్ శ్రావణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) ఎమ్మెల్సీ దాసోజ్ శ్రావణ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ప్రగతిభవన్లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దాసోజు శ్రవణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జమిలి ఎన్నిక వస్తే బీజేపి సీనియర్ల పోటీ అసెంబ్లీకా లేక పార్లమెంట్ కా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం దేశమంతా ఎన్నికల కోలాహళం ప్రారంభమైందని చెప్పవచ్చు. కొన్ని నెలల్లో ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్న తరుణంలో ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది.ఆ షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయని అందరు భావిస్తున్నారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ ఇప్పటికే 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 115 మంది అభ్యర్థుల జాభితాను ప్రకటించి ఎన్నికల ఎత్తుగడలపై దూసుకు పోతుంది. అదే దిశలో కాంగ్రెస్ నాయకత్వం గెలుపే ముఖ్యంగా రకరకాల వ్యూహాలను రచిస్తు రెట్టించిన ఉత్సాహంతో కథం తొక్కుతుండగా ఇదే క్రమంలో బీజెపి కూడా తెలంగాణలో అధిక సీట్లు సంపాదించాలని ప్రత్యేక గట్టి ఆలోచనలు చేస్తు, కీలక నేతలంతా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని బీజేపి అధిష్టానం అల్టిమేటం జారీ చేయడం గమనార్హం. దీనిలో భాగంగానే బీజేపి కీలక నేతలైన బండి సంజయ్ సిరిసిల్ల, ధర్మపురి అరవింద్ ఆర్మూర్, ఈటల రాజేందర్ గజ్వేల్, ఇలా ఇంక కొంతమంది నేతలు తప్పని సరిగా అసెంబ్లీలో పోటీ చేయాలని ప్రకటన జారీ చేసింది. ఈ విధంగా తెలంగాణ బీజేపి వ్యూహం రచించిన తర్వాత కేంద్రం మాత్రం జమిలీ ఎన్నికలను తప్పనిసరిగా చేయాలనే ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. అయితే దీనిపై పూర్తిగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల తర్వాత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

ఒకవేళ జమిలి ఎన్నికలు మాత్రం వస్తే బీజేపి కీలక నేతలంతా అసెంబ్లీకి పోటీ చేస్తారా లేదంటే పార్లమెంటు పోటీలో ఉంటారా అనేది ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. ఒకవేళ జమిలి రాకుంటే అసెంబ్లీలో పోటీ చేసి ఓడిపోయిన మళ్లీ పార్లమెంట్ లో చేసే అవకాశం ఉండేది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ వస్తే మాత్రం తప్పనిసరిగా బీజేపి కీలక నేతలకు కాస్త ఇబ్బందులు తలెత్తే అవకాశం కనిపిస్తోందని ఆ పార్టీ నాయకులు చర్చించు కుంటున్నారు.

# మరో 100 ఆరోగ్య మహిళా కేంద్రాలు

- 12న ప్రారంభించేలా అధికారులక హరీశ్ రావు ఆదేశం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాలను మరో 100 వరకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కొత్త ఆరోగ్య కేంద్రాలను ఈనెల 12 న ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే 272 ఆరోగ్య మహిళా కేంద్రాలు ఉండగా, కొత్తవాటితో ఆ సంఖ్య 372కు పెరగనుంది. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా వైద్య సిబ్బంది ఉంటూ, 8 రకాల ప్రధాన వైద్య సేవలను ఆరోగ్య మహిళా క్లినిక్స్ అందిస్తున్నాయి. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 8వ తేదీన ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్.. థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం. అయోడిన్ సమస్య, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపంతో పాటు, విటమిన్ బీ12, విటమిన్ డి పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేస్తారు. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధుల పరీక్షలు చేస్తారు. మోనోపాజ్ దశకు సంబంధించి పరీక్షల అనంతరం అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతోపాటు కౌన్సిలింగ్‌తో అవ గాహన కలిగిస్తారు. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు. సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి అవగాహన కలిగించడం, అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేస్తా_రు. సెక్స్ సంబంధిత అంటువ్యాధుల పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తారు. అవసరమైన వారి కి వైద్యంఅందిస్తారు. బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం వంటివాటిపై అవగాహన కలిగిస్తారు.

# శ్రీశైలం దేవస్థానంలో గోవుల విలవిల

- గోశాలలోని గోవులకు నీటి సదుపాయాలు ఎక్కడ.?
- గోవుల మూత్రం గోవులే తాగి దాహార్తిని తీర్చుకుంటున్న వైనం
- సమస్యపై దృష్టి సారించని దేవాదాయ శాఖ మంత్రి, ఈవో
- గో సంరక్షణకు వచ్చే లక్షల్లో విరాళాలు ఎక్కడికి పోతున్నాయి.?





శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రీశైలం ప్రముఖ పుణ్య క్షేత్రం అయినటువంటి ఈ దేవస్థానం కి పలు ఇతర ప్రాంతాల నుండి వేళల్లో భక్తులు సందర్శిస్తారు. మల్లమ్మ కన్నీరు సమీపంలో ఉన్న గోసంరక్షణ గోశాల నందు ఉన్న గోవుల పరిస్థితి చూస్తే అత్యంత దారుణంగా మారింది. శ్రీశైలానికి పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్న అక్కడ ఉన్న ఆవులకు మాత్రం తాగడానికి చుక్క నీరు కూడా కరువయ్యింది అది అధికారుల నిర్లక్ష్యంతో. గోశాలలో సరైన సదుపాయాలు లేక గోవులు విలవిలాడుతున్నాయి. దాహార్తిని తట్టుకోలేక ఓ గోవు ఇంకో గోవు మూత్రం తాగి బ్రతికే అత్యంత ధీన స్థితికి దిగ జారింది ఇక్కడ పరిస్థితి. అధికారులు మాత్రం నిమ్మకు మీరే తినట్లు వ్యవహరిస్తున్నారు గోశాలల నిర్వహణకు భక్తులు లక్షలలో విరాళాలు ఇస్తున్న అధికారులు వాటిని ఏమి చేస్తున్నారని ప్రశ్న తలెత్తుతుంది శ్రీశైల దేవస్థాన అధికారులు కూడా గోవుల పట్ల ఇంత దుర్మార్గంగా వ్యవహరించడం ఏమిటని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యనికి నిలువెత్తుగా నిలిచినా దేవస్థానం గోశాల సిబ్బంది,గోవులకు నీరు ఆహారం అందుబాటులోకి తీసుకురాలేక పూర్తిగా విఫలం చెందారని దేవాదాయ శాఖ మంత్రి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని శ్రీశైల దేవస్థానం ఈవో రాజకీయ నాయకుల, మంత్రుల సేవలో మునిగిపోయారు. కానీ గోవులకు మాత్రం చుక్క నీరు అందించలేని దుస్థితిలో పాలన సాగిస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. శ్రీశైల అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం హిందూ సంఘాలు సోషల్ మీడియా లో వైరల్ గా మారిన జగన్ సర్కారులు మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడం సంబంధిత అధికారులపై సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా మారింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో